జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :135 పేజీలు 8 వెల : 5 బుధవారం 18 ఫిబ్రవరి 2026






# తీరంలో యుద్ధ నౌకల జాతర



విశాఖపట్నం; సింధియా,న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం రాత్రి విశాఖ ఈఎన్‌సీ ఆఫీసర్స్ మెస్‌లో విందు (ప్రెసిడెన్షియల్ బాంక్వెట్) ఇచ్చారు. ఈ అంతర్జాతీయ ఉత్సవానికి హాజరవుతున్న వివిధ దేశాల నేవీ చీఫ్‌లకు దేశ రక్షణ దళాల సుప్రీం కమాండర్ హోదాలో రాష్ట్రపతి విందు ఇవ్వడం ఆనవాయితీ. ఈ విందుతో ఐఎఫ్ఆర్ లాంఛనంగా ప్రారంభమైనట్లు భావిస్తారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన సతీమణి అన్నా లెజినోవా, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్మన్ రోషిణి అపరంజి, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ నేవల్ అధికారులు, ఫ్లీట్ కమాండర్లు, డీజీసీజీ, సీజీసీ(ఈఎస్), ఇతర కమాండర్లతో రాష్ట్రపతి గ్రూప్ ఫొటో దిగారు. అంతకుముందు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు స్వాగతం పలికారు.


2 లో

## సంచలనం రేపిన మదనపల్లి ఘటన

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన హోంమంత్రి

కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక


2 లో

## మండలిలో డిజిటల్ అటెండెన్స్ ఎందుకు పెట్టలేదు ?

కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా అబద్ధాల ప్రచారమేనా

మీడియా పాయింట్ వద్ద విపక్షనేత బొత్స ఆగ్రహం



# అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి

**అలా రానివారిని రీకాల్ చేయాల్సిందే**

**ఎపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసెంబ్లీ లాబీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిట్‌చాట్ చేశారు. అయితే, విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలంటూ పిలుపునిచ్చారు.. అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి అని స్పష్టం చేశారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కొందరు సభ్యులు సభకు హాజరుకాకుండానే జీతాభత్యాలు తీసుకుంటున్నారని.. సభకు హాజరుకాని సభ్యులకు జీతం కట్ చేయాలి కదా? అని ప్రశ్నించారు.. ఈ అంశాలన్నీ జాతీయ స్థాయిలో చర్చ చేపట్టామని? ఈ నిబంధన దాదాపు 8 దేశాల్లో అమల్లో ఉందన్నారు. ఇక, అసెంబ్లీలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ బాగా పని చేస్తోందన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కాగా, తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. మొక్కుబడిగా.. అసెంబ్లీ ప్రారంభమైన తొలిరోజు హాజరై.. ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉంటున్నారు.. మండలికి హాజరైన శాసన సభకు మాత్రం హాజరుకాకపోడంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలు సందర్భాల్లో ఎమ్మెల్యేల హాజరు విషయంపై చంలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే..


2 లో

## సినీ నటి ప్రత్యూష మృతి కేసులో.. సిద్ధార్థరెడ్డికి రెండేళ్ల జైలు శిక్ష ఖరారు

హైకోర్టు ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు

నాలుగు వారాల్లో లొంగిపోవాలని ఆదేశం

హత్య, అత్యాచారం అనుమానాలను తోసిపుచ్చిన సర్వోన్నత న్యాయస్థానం

2002 ఫిబ్రవరిలో జరిగిన ఘటన కేసు ఎట్టకేలకు కొలిక్కి


2 లో

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం భాజపానే

'ఇతర పార్టీల వారు భారీగా డబ్బులు పంచి విజయం సాధించారు. భాజపా మాత్రం సంస్థాగతంగా పార్టీ బలంతోనే సీట్లు సాధించింది.

# ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్


2 లో

పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు

తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల

కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం

చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక

తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు

తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు.


2 లో

# బయో వరల్డ్‌గా తెలంగాణరాష్ట్రం

వేగంగా ఎదుగుతోంది.. భాగస్వాములవ్వండి

మా ప్రజా ప్రభుత్వం మీకు బాసటగా ఉంటుంది

ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం

'బయో ఆసియా 2026' సదస్సు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని

మిగతా 2లో

> రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్ కొత్త మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లకు ఒకరోజు శిక్షణ మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక

అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం

యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక

ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ

నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన

28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు

హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష


2 లో

## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

ఇంటర్నెట్ వాడడానికి నిషేధం

కోర్టుక పాస్ పోర్టు సరెండర్

విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు


2 లో


2 లో

## 101 కిలోల గంజాయి స్వాధీనం: ఇద్దరి అరెస్టు

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు.

# బయో వరల్డ్‌గా తెలంగాణరాష్ట్రం




పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

హైదరాబాద్: టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ద

## 101 కిలోల గంజాయి స్వాధీనం: ఇద్దరి అరెస్టు

హైదరాబాద్: శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని కొల్లూరులో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని శేర్లింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు అనే వ్యక్తి నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు.ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొల్లూరు సీఐ గణేలిష్ పటేల్, ఎస్ఓటీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరాపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్డీపీఎస్ సెల్ వాట్సాప్ నంబర్ 9490617444కు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.ద

## లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

మహబూబాబాద్: ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా చైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు.

## సినీ నటి ప్రత్యూష మృతి కేసులో.. సిద్ధార్థరెడ్డికి రెండేళ్ల జైలు శిక్ష ఖరారు

దిల్లీ: రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు గుడిపల్లి సిద్ధార్థరెడ్డికి తెలంగాణ హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను సుప్రీంకోర్టు ఖరారు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సిద్ధార్థరెడ్డి దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టేసింది. మిగిలిన కాలానికి జైలుశిక్ష అనుభవించడానికి వీలుగా నాలుగు వారాల్లోపు లొంగిపోవాలని ఆదేశించింది. అదే సమయంలో అతని శిక్షను పెంచాలని కోరుతూ ప్రత్యూష తల్లి సరోజినీదేవి దాఖలుచేసిన అప్పీల్‌నూ సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. మంగళవారం జస్టిస్ రాజేష్‌బిందల్, జస్టిస్ మన్మోహన్‌లతోకూడిన ధర్మాసనం 60 పేజీల తీర్పు వెలువరించింది. 2002 ఫిబ్రవరిలో జరిగిన ఈ సంఘటనపై ట్రయల్ నిర్వహించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఇందులో నిందితుడు సిద్ధార్థరెడ్డికి ఐపీసీ 306 (ఆత్మహత్యకు పురికొల్పడం), 309 (ఆత్మహత్యకు ప్రయత్నించడం) సెక్షన్ల కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ 2004 ఫిబ్రవరి 23న తీర్పు చెప్పారు. దాన్ని సవాల్ చేస్తూ సిద్ధార్థరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా... జైలుశిక్షను రెండేళ్లకు తగ్గించి, జరిమానాను రూ.50 వేలకు పెంచుతూ 2011 డిసెంబరు 28న తీర్పు వెలువరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అటు నిందితుడు, అతడికి విధించిన శిక్షను పెంచాలంటూ ఇటు సరోజినీదేవి 2012లో సుప్రీంకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. గత ఏడాది నవంబరు 19న తీర్పు రిజర్వ్ చేసిన సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం దాన్ని వెలువరించింది. ప్రత్యూష పురుగుల మందు తాగడంవల్లే చనిపోయారు తప్పితే ఆమెది హత్య కాదని స్పష్టంచేసింది. "రికార్డుల్లో ఉన్న ఆధారాలను లోతుగా పరిశీలించినప్పుడు ఆమె ఆర్గానోఫాస్ఫేట్ విషం తాగడంవల్లే మరణించినట్లు స్పష్టమవుతోంది. ఆమెపై సిద్ధార్థరెడ్డి అత్యాచారానికి పాల్పడినట్లు నిరూపితంకాలేదు. పురుగుల మందు ప్రాణాంతకం అని తెలిసీ సిద్ధార్థరెడ్డి దాన్ని కొనుగోలుచేసి ఇద్దరూ కలిసి తాగేలా మృతురాలిని పురిగొల్పాడు. అతని దోషిత్వం పూర్తిగా నిరూపితమైంది" అని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి 1993లో హైదరాబాద్ ఎస్‌ఆర్‌నగర్‌లోని ఓ కాలేజీలో ఇంటర్ చదువుతున్నప్పుడు ప్రేమలో పడ్డారు. ఇంటర్ పూర్తయిన తర్వాత సిద్ధార్థరెడ్డి ఇంజినీరింగ్‌కు వెళ్లగా, ప్రత్యూష సినిమాల్లోకి వెళ్లారు. ఇద్దరి వివాహానికి ప్రత్యూష తల్లి మొదట వ్యతిరేకించినా తర్వాత అంగీకరించారు. సిద్ధార్థరెడ్డి తల్లి మాత్రం ఆ అమ్మాయిని పెళ్లిచేసుకుంటే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడం వారి వివాహానికి అడ్డంకిగా మారింది. ఆ విషయాన్ని సిద్ధార్థరెడ్డి 2002 ఫిబ్రవరి 23న ఫోన్‌ద్వారా ప్రత్యూషకు చెప్పాడు. సాయంత్రం 5 గంటల సమయంలో పంజాగుట్టలో బ్యూటీపార్లర్‌లో ఉన్న ప్రత్యూషను వెంటబెట్టుకొని కారులో బయటికి వెళ్లాడు. రాత్రి 7.30–8 గంటల మధ్యలో ఇద్దరూ ప్రాణాపాయస్థితిలో బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రికి వచ్చి చేరారు. ప్రత్యూష 24వ తేదీన కన్నుమూశారు. సిద్ధార్థరెడ్డి మార్చి 9న డిశ్చార్జి అయ్యాడు. 'ఆమెను గొంతు నులిమి చంపేసినట్లు ప్రత్యూషకు తొలుత పోస్టుమార్టం చేసిన గాంధీ మెడికల్ కాలేజీ ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డా.బి.మునుస్వామి నివేదిక ఇచ్చారు. ఆ రోజు విధుల్లో డా.కృపాల్‌సింగ్ ఉన్నప్పటికీ.. ఎవరూ



పిలవకపోయినా వచ్చి మునుస్వామి పోస్టుమార్టం నిర్వహించారు. ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి కూడా తీసుకోలేదు' అని న్యాయస్థానం పేర్కొంది. ఈ పోస్టుమార్టం నివేదికపై వివాదం రేగడంతో ఏపీ ప్రభుత్వం దానిపై ఉస్మానియా ఆసుపత్రి, సిద్ధార్థమెడికల్ కాలేజీ, మెటర్నిటీ ఆసుపత్రులకు చెందిన ముగ్గురు డాక్టర్ల బృందంతో పాటు, దిల్లీ ఎయిమ్స్‌లోని ఫోరెన్సిక్ మెడిసిన్ బృందంతో అధ్యయనం చేయించింది. రెండు బృందాలు అత్యాచారం, హత్య ఆరోపణలను తోసిపుచ్చాయి. చికిత్స సమయంలో అయిన గాయాలను అత్యాచార గాయాలుగా డా.మునుస్వామి ప్రకటించినట్లు తెలిపాయి. దీని ఆధారంగానే సీబీఐ దర్యాప్తు నిర్వహించింది. నిందితుడిపై సెక్షన్ 306, 309 కింద ఛార్జిషీట్ దాఖలు చేసింది.

**మునుస్వామి ఇచ్చిన పోస్ట్‌మార్టం నివేదికపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

ప్రత్యూషపై లైంగిక దాడి చేసి గొంతు నులిమి చంపేశారని డాక్టర్ మునుస్వామి తప్పుడు నివేదిక ఇచ్చారని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో తీవ్రంగా ఆక్షేపించింది. దాని ద్వారా ఆయన అనవసరంగా వివాదాన్ని రాజేశారని పేర్కొంది. ఆయన అభిప్రాయాల ఆధారంగా వచ్చిన మీడియా కథనాలు దర్యాప్తు సిబ్బందిపై తీవ్ర అనుమానాలను రేకెత్తించినట్లు అభిప్రాయపడింది. "ఒక తప్పు నివేదికను తొందరపడి ప్రచురిస్తే అది ప్రజాభిప్రాయాన్ని ఎలా తప్పుదోవ పట్టించగలదో, న్యాయ ప్రక్రియ గమనాన్ని ఎలా దారి మళ్లించగలదో చెప్పడానికి ఇదో ఉదాహరణ. ఒక వైద్యుడు తప్పుడు పోస్ట్‌మార్టం నివేదికను ఇచ్చి, దాన్ని మీడియా ద్వారా ప్రచారం చేయడంవల్ల దర్యాప్తు సంస్థల నమ్మకాన్ని దెబ్బతీయడంతోపాటు.. పోలీసు, న్యాయ వ్యవస్థలపై ఉన్న విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తుంది. ఈ దుష్ప్రభావం కేవలం ఈ కేసుకే పరిమితంకాదు... వైద్యం, చట్టం, పరిపాలన వ్యవస్థలపై ఉన్న నమ్మకాన్ని.. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీస్తుంది. డాక్టర్ మునుస్వామి ప్రవర్తన కోర్టు ధిక్కరణ, వైద్య విలువల ఉల్లంఘన కిందికి వస్తుంది. ఆయన ఇప్పటికే చనిపోయినందున ఆయనపై తదుపరి చర్యలు చేపట్టడంలేదు" అని సుప్రీంకోర్టు పేర్కొంది.

సిద్ధార్థరెడ్డి వాదనలను తోసిపుచ్చిన కోర్టు

సిద్ధార్థరెడ్డి సీఆర్‌పీసీ సెక్షన్ 313 కింద ఇచ్చిన వాంగ్మూలాన్ని కోర్టు తోసిపుచ్చింది. ప్రత్యూష మృతిలో అతని పాత్ర గురించి దండిగా సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ వాంగ్మూలంలో అతడికి ఆమెతో ఉన్న సంబంధాన్ని ఖండించాడని పేర్కొంది. ఆమెను కేర్ ఆసుపత్రిలో చేర్చిన విషయాన్ని కూడా అంగీకరించలేదని తెలిపింది. సిద్ధార్థరెడ్డి స్వయంగా దుకాణానికి వెళ్లి నువాక్రాన్ పేరు చెప్పి మరీ కొనుగోలు చేయడాన్ని బట్టి చూస్తే దాని విష తీవ్రత గురించి.. అది తాగితే చనిపోతామని తెలిసీ తీసుకున్నట్లు స్పష్టమవుతోందని కోర్టు తెలిపింది.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం భాజపానే

హైదరాబాద్: పురపాలిక ఎన్నికల్లో భాజపా కరీంనగర్ కార్పొరేషన్, నారాయణపేట మున్సిపాలిటీలను కైవసం చేసుకుందని, భవిష్యత్తులో రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేలా శ్రేణులు శ్రమించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం భాజపా మాత్రమేనని ఈ ఎన్నికలతో రుజువైందన్నారు. మంగళవారం 'పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహాభియాన్–2026' రాష్ట్రస్థాయి కార్యశాలను భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శిక్షణ మహాభియాన్ ప్రధాన ఉద్దేశం ప్రతి కార్యకర్తను సిద్ధాంతపరంగా దృఢంగా తయారుచేయడం, రాబోయే ఎన్నికలకు సంస్థాగతంగా సిద్ధం కావడం, తెలంగాణలో భాజపాను అధికారంలోకి తీసుకురావడమేనని తెలిపారు. 'ఇన్నాళ్లు భైంసా మా గడ్డ' అని జబ్బలు చరుచుకుంటూ వస్తున్న వారి అహంకారాన్ని భాజపా బద్దలుకొట్టిందన్నారు. పార్టీకి అసలైన బలం కార్యకర్తలేనని తెలిపారు. కార్యశాలలో పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎన్.గౌతం రావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాజపా సాధించిన ఫలితాలపై మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో

పార్టీ నేతలు అంతర్గత సమీక్ష నిర్వహించారు. రామచందర్‌రావు నేతృత్వంలో జరిగిన ఈ సమీక్షలో అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. 'ఇతర పార్టీల వారు భారీగా డబ్బులు పంచి విజయం సాధించారు. భాజపా మాత్రం సంస్థాగతంగా పార్టీ బలంతోనే సీట్లు సాధించింది. అనేక చోట్ల రెబల్స్ వల్లే సీట్లు కోల్పోయాం' అని పార్టీ నేతలు వివరించినట్టు సమాచారం.

## క్యూర్ పరిధిలోఇందిరమ్మ ఇండ్లు




హైదరాబాద్: హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని

అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు

జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల

స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్



హైదరాబాద్: బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు.

కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# గ్రామ పాలన వ్యవస్థను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



రెండు రోజులు జిల్లాలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామ పాలన వ్యవస్థల పనితీరును, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించే పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లాకు చేరుకున్న ప్రొబిషనరీ డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలు, ఎక్సైజ్ సూపరింటిండెంట్లు, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు, గ్రేడ్ 2 మున్సిపల్ కమిషనర్లు మొత్తం 37 మందితో కూడిన గ్రూప్ వన్ మొదటి బ్యాచ్ అధికారులకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను తెలియజేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ పాలన వ్యవస్థ పనితీరు, త్రాగునీరు సరఫరా, గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా స్థానికంగా ఉపాధి, మహిళా సంఘాలకు ఐకెపి ద్వారా ప్రోత్సాహం, వైద్య ఆరోగ్య సేవలు, అంగన్వాడి ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య విధానం, పాఠశాల విద్య, గురుకులాలు, ఇతర సంక్షేమ వసతి గృహాలు, జాతీయ, రాష్ట్ర, గ్రామీణ మున్సిపల్ రహదారులు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, మార్కెటింగ్ తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ గ్రూప్ వన్ అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి గ్రామాలు ప్రతిరూపమని అన్నారు. గ్రూప్ వన్ అధికారులు భవిష్యత్తులో ప్రజలకు మంచి పాలను అందించేందుకు ఈ క్షేత్రస్థాయి పర్యటన చాలా ఉపయోగపడుతుందని, గ్రామీణ పరిపాలన వ్యవస్థనే ప్రధానమైన మన దేశంలో తప్పనిసరిగా గ్రామీణ పరిపాలన విధానాన్ని మరియు గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయము, ప్రజల సేవ కోసం చేసే వ్యయం వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని అన్నారు. అన్ని రకాల రికార్డును గ్రామపంచాయతీ లెవల్లో పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కోసం అమలు చేస్తున్న పరిశుద్ధ కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనాలు, శెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలు, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా వ్యవస్థ, అంగన్వాడి, విద్యా, వైద్యం, మహిళా సంఘాలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, రహదారులు, పాడి పరిశ్రమ తదితర అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించడంతోపాటు త్రాగునీరు సరఫరాలో ముఖ్య పాత్ర పోషిస్తున్న మల్లన్న సాగర్ వద్ద మంగోల్ లో ఉన్న దేశంలోనే అతిపెద్ద గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు అందించే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్లాంటును పరిశీలించాలని, దాని పక్కనే హైదరాబాద్ మహానగరానికి త్రాగునీరు సరఫరా చేసేందుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి,

**చేతిపంపులకు మరమ్మతులు చేయాలి :సీపీఎం**

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



ఆత్మకూరు : వేసవి సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకొని నీటి సమస్య లేకుండా చూడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,శాఖ కార్యదర్శి ఏ సురేంద్ర,లు అన్నారు.

మంగళవారం స్థానిక సుదర్శన వర్మ భవనం లో గరీబ్ నగర్ శాఖ సమావేశం వీరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో 24 వార్డులున్నాయని, వీటి పరిధిలో దాదాపు 60 వేల నుంచి 70 వేల వరకు జనాభా ఉంటుందన్నారు. ఈ జనాభాను దృష్టిలో ఉంచుకుని నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గతంలో ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలా వార్డుల్లో ప్రజలు నీటిని కొనుగోలు చేసిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. ఈ వేసవిలో అలాంటి పరిస్థితి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. చాలా వార్డుల్లో చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాయని, వాటికి మరమ్మతులు చేయించి వాడుకలోకి తీసుకురావాలన్నారు. కుళాయిలు లేని ప్రాంతాల్లోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోకుండా ఉండేలా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రభుత్వమే నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో నాన్ అమృత్ (ఏ ఏ ఐ ఐ వి )పథకం దాదాపు 117 కోట్లతో ప్రారంభించి, ఆరు సంవత్సరాలు దాటుతున్న ఆస్కీము నేటి వరకు పూర్తి కాలేదన్నారు. మళ్ళీ అదనంగా 30 కోట్లు సాంక్షన్ చేసినా పనులు తిరిగింతవరకు ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజల దాహార్తి తీర్చకుండా నిర్లక్ష్యం వహిస్తే సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు జి నాగేశ్వరరావు, ఏ. కిరణ్, తుమ్మలూరు శివ కుమార్, నబి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టం రెండవ వార్డ్ కౌన్సిలర్ గా బి రమాదేవి ప్రమాణస్వీకారం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి మున్సిపాలిటీలో 2 వార్డు కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న శ్రీమతి బి రమాదేవి కృష్ణ వరుసగా మూడుసార్లు 2014లో 2019లో 2026 లో ప్రమాణ స్వీకారం చేసిన మహిళగా వనపర్తి మున్సిపాలిటీలో చరిత్రగా నిలిచారు అర్హత ఉన్న మున్సిపల్ చైర్మన్ గా భగవంతుడు అవకాశం ఇవ్వలేదు ఆయన పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాము ఈ సందర్భంగా 2 వార్డు ప్రజలు మరొకసారి ఆశీర్వదించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు .బి రమాదేవి వైఫ్ ఆఫ్ కృష్ణ 30 సంవత్సరాలుగా వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో రెండో వార్డులో ప్రజల అభిమానంతో వారి సమస్యలు పరిష్కారంతో నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తమ సమస్యలుగా భావించి మీకు ఇష్టం రమాదేవి కుటుంబం అన్ని 30 సంవత్సరాలుగా వనపర్తి మున్సిపాలిటీలో కౌన్సిలర్ అభ్యర్థిగా భార్యాభర్తలను ఎవరు పోటీ చేసిన గెలిపిస్తూ వారికి కృతజ్ఞతలు నిలుస్తున్నారు రెండో వార్డు ప్రజలు నిత్యం రెండో వార్డ్ లో ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానని బి కృష్ణ రమాదేవి వారి దగ్గరికి వెళ్లి వారి సమస్య తెలుసుకో వారికి సహాయ సహకారాలు అందిస్తూ వనపర్తి జిల్లాలో తనకంటూ మంచి గుర్తింపు పొందిన వ్యక్తుల్లో మీ కృష్ణ రమాదేవి ఒకరు వీరి జంట ప్రజలకు ఆదర్శంగానే నిలుస్తున్నానని అనడంలో సందేహం లేదు వీరు నిరుపేదలకు పెళ్లిళ్లకు చావులకు గుడిలోని విగ్రహాలకు గణేష్ ఉత్సవాలకు

ఇంకా ఎన్నెన్నో కార్యక్రమాలకు తమ సొంత డబ్బు ఖర్చు చేయడం జరిగింది. వీరికి వనపర్తి పట్టణం మున్సిపాలిటీ చైర్మన్ పదవి బి రమాదేవి వైఫ్ ఆఫ్ బి కృష్ణ బాగుంటుందని కాంగ్రెస్ పార్టీలో వీరికి రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి వాకిటి శ్రీహరి మల్లు రవిఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మేఘారెడ్డి అందరి ఆదర అభిమానులు ఉన్న చైర్మన్ పదవి రాలేదని రెండో వార్డు ప్రజలు మరియు వనపర్తి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు వనపర్తి జిల్లాలో బిసి ముదిరాజ్ సోమాజీ వారి గురించి చెందిన మీ కృష్ణ ఎన్నో కష్టాలకు నష్టాలకు గురై తనవైన శైలిలో ప్రజలలో మంచి గుర్తింపు పొందారని, ఆయన అభిమానులు కార్మిక ,కర్షక.విద్యార్థి మేధావులు అభిప్రాయపడ్డారు.

# కె.సి.ఆర్ పాలనతోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుంది.

## తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపింది

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కె.సి.ఆర్ .ఘనంగా కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు. తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్72వ జన్మదినాన్ని పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించబడ్డాయి. నిరంజన్ రెడ్డి స్వగృహంలో కె.సి.ఆర్ బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ కె.సి.ఆర్ పాలననే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారని మళ్ళీ సారు రావాలి అని ప్రజలు భావిస్తున్నారని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన కె.సి.ఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి కౌన్సిలర్స్ మురళీ సాగర్,శ్రీకర్ గౌడ్,మాజీ జెడ్.పి.టి.సి రఘుపతి రెడ్డి,జాతృ నాయక్,హేమంత్ ముదిరాజ్,సునీల్ వాల్మీకి,సయ్యద్.జమీల్,నందిమల్ల.రమేష్,సూర్యవంశం.గిరి,జె.శ్రీనివాసులు,జోహెబ్ హుస్సేన్,బండారు.కృష్ణ,డాక్టర్.డ్యానియల్, చిట్యాల.రాము,నీలస్వామిక్రాంతి కుమార్,మహేశ్వర్ రెడ్డి, వెంకట్ సాగర్, హారీఫ్,గంధం.వివిజయ్,వజ్రాల.సాయిబాబా,పార్థసారథి గౌడ్,లోకాజీ,ఖాదర్స తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధులు కారణాలు, లక్షణాలు,నివారణ మరియు చికిత్స!

**డాక్టర్. డి. రమంతి మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ**

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



డాక్టర్. డి. రమంతి మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ మాట్లాడుతూ మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు మూత్రపిండాలు, ఒకటి. ఇవి రక్తాన్ని శుభ్రపరచడం, శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించడం, నీటి సమతుల్యతను కాపాడడం వంటి కీలక పనులు చేస్తాయి. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే శరీరంలో విషపదార్థాలు పేరుకుపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. కిడ్నీ వ్యాధులు ఏ వయస్సులోనైనా రావచ్చు కాబట్టి ముందస్తు జాగ్రత్తలు చాలా అవసరం..

**కిడ్నీ వ్యాధి అంటే ఏమిటి?**

కిడ్నీలు సరిగా పనిచేయకుండా పోయే పరిస్థితిని కిడ్నీ వ్యాధి లేదా రీనల్ డిసీజ్ అంటారు. మన రక్తంలో ఉన్న వ్యర్థ పదార్థాలు, అధిక నీరు మరియు టాక్సిన్స్‌ను కిడ్నీలు ఫిల్టర్ చేసి మూత్ర రూపంలో బయటకు పంపిస్తాయి. ఈ ప్రక్రియ సరిగా జరగకపోతే శరీరంలో హానికర పదార్థాలు పేరుకుపోతాయి.

డయాబెటిస్, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల వల్ల కిడ్నీ వ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది క్రమంగా పెరిగి క్రానిక్ కిడ్నీ డిసీజ్ గా మారుతుంది. చివరి దశలో ఎండ్ స్టేజ్ రీనల్ డిసీజ్ ఏర్పడి డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరం అవుతుంది.

**కిడ్నీ వ్యాధులకు కారణాలు:**

డయాబెటిస్ ఉన్నవారిలో కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు కూడా కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎక్కువకాలం నొప్పి నివారణ మందులు వాడటం కిడ్నీలకు హానికరం.. నీరు తక్కువగా తాగడం, అధిక ఉప్పు తీసుకోవడం, ధూమపానం, మద్యం సేవించడం కూడా కిడ్నీ సమస్యలకు కారణమవుతాయి. కుటుంబంలో కిడ్నీ వ్యాధుల చరిత్ర ఉన్నవారికి కూడా ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**కిడ్నీ వ్యాధి లక్షణాలు:**

కిడ్నీ వ్యాధి ప్రారంభ దశలో ఎక్కువ లక్షణాలు కనిపించకపోవచ్చు. వ్యాధి పెరిగిన తరువాత అలసట, బలహీనత ఎక్కువగా ఉంటుంది. మూత్ర విసర్జనలో మార్పులు రావడం సాధారణం.కాళ్లు, పాదాలు వాపు రావడం, చర్మంలో దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తపోటు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కొనసాగితే తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలి.కిడ్నీ వ్యాధి నిర్ధారణ:

రక్త పరీక్షల ద్వారా కిడ్నీల పనితీరును తెలుసుకోవచ్చు. ముఖ్యంగా జిఎఫ్ఆర్ పరీక్ష కిడ్నీలు ఎంత వరకు పనిచేస్తున్నాయో తెలియజేస్తుంది. మూత్ర పరీక్షలు కూడా చాలా అవసరం.అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ వంటి పరీక్షల ద్వారా కిడ్నీ నిర్మాణాన్ని పరిశీలిస్తారు. వ్యాధిని తొందరగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుంది.

కిడ్నీ వ్యాధి నివారణ మార్గాలు:సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజు వ్యాయామం చేయడం కిడ్నీ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. డయాబెటిస్ మరియు హై బీపీ ఉన్నవారు వాటిని కంట్రోల్‌లో ఉంచుకోవాలి.

రోజుకు సరిపడా నీరు తాగడం వల్ల కిడ్నీలు శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించగలవు. డాక్టర్ సూచన లేకుండా నొప్పి మందులు ఎక్కువగా వాడకూడదు..

ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా కిడ్నీ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు.

**కిడ్నీ వ్యాధి చికిత్స:**

వ్యాధి దశను బట్టి చికిత్స ఉంటుంది. ప్రారంభ దశలో మందులు మరియు ప్రత్యేక డైట్ ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చు. కొన్ని సందర్భాల్లో జీవనశైలి మార్పులు చాలిపోతాయి.

తీవ్రమైన దశలో డయాలిసిస్ అవసరం అవుతుంది. కొన్ని సందర్భాల్లో కిడ్నీ మార్పిడి కూడా చేయాల్సి రావచ్చు. ముందస్తు గుర్తింపు వల్ల ఈ పరిస్థితిని చాలావరకు నివారించవచ్చు.కిడ్నీలు మన జీవితానికి చాలా అవసరమైన అవయవాలు. కిడ్నీ వ్యాధులు నెమ్మదిగా పెరుగుతాయి కాబట్టి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం, నీరు తాగడం మరియు రెగ్యులర్ చెకప్ ద్వారా కిడ్నీ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చు. ఆరోగ్యమైన కిడ్నీలు ఆరోగ్యమైన జీవితానికి పునాది అని గుర్తుంచుకోవాలి.. డాక్టర్. డి. రమంతి మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ తెలిపారు.

# హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు:

**మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర శిల్పి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా. హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ.కేసీఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమే కాదని చెప్పాలి. తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. అలాగే రైతుబంధు, మిషన్ భగీరథ, ఆరోగ్యశ్రీ విస్తరణ, గురుకుల పాఠశాలల స్థాపన వంటి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లిన నాయకుడిగా కేసీఆర్ గారు ఎప్పటికీ గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా?

**రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



యూరియా బుకింగ్ యాప్ పనితీరుపై రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి మండలంలోని డిసిఎంఎస్ చింతకుంట, డీసీఎంఎస్ మల్కాపూర్ ఫర్టిలైజర్ దుకాణాలను, గోదామును కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల సరఫరా, యూరియా అమ్మకం, నిల్వల రిజిస్టర్ తనిఖీ చేశారు. ఎరువుల నిల్వ చేసిన గోదామును సందర్శించి ఎరువుల నిల్వలను పరిశీలించారు.

ఈ సందర్భంగా యూరియా తీసుకునేందుకు అక్కడికి వచ్చిన రైతులు రిట్టనేని మల్లయ్య, గులిగెపు బక్కయ్య, సత్యనారాయణ రెడ్డిలతో మాట్లాడారు. యూరియా ఆన్లైన్ ద్వారా తీసుకునేందుకు ఏర్పాటు చేసిన యాప్ విధానం గురించి వారి అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. యాప్ లో యూరియా తీసుకునే పద్ధతి బాగుందని, దీనివల్ల వ్యయప్రయాసలు తగ్గాయని వారు తెలిపారు. ఎరువుల కొనుగోలు కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే అవసరం తప్పిందని రైతులు తెలిపారు. ఈ యాప్ ద్వారా తమకు వీలైన సమయంలో యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేయడం సులభంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఫోన్ లేకున్నప్పటికీ దుకాణానికి వస్తే డీలర్ ఆన్లైన్లో నమోదు చేసి అప్పటికప్పుడే ఎరువుల బస్తాలు ఇస్తున్నారని తెలిపారు. డీలర్ కు ఫోన్ చేసి కూడా యూరియా బుక్ చేసుకుంటున్నానని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా ఎరువులు అందుతాయని తెలిపారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి యాప్ యూరియా కోటాను నిర్ణయిస్తోందని అన్నారు. దీనివల్ల ఎరువుల పంపిణీలో అక్రమాలకు తావులేకుండా పారదర్శకత పెరిగిందని తెలిపారు.

గతంలో యూరియా పంపిణీ సమయంలో ఎదురయ్యే రద్దీ, గందరగోళ, ఒత్తిడి ఈ యాప్ ద్వారా తొలగిపోయిందని వివరించారు. యాప్ ద్వారా క్రమపద్ధతిలో పంపిణీ జరుగుతుండటంతో పని ఒత్తిడి తగ్గిందని డీలర్లు తెలిపారు.

కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్క్ ఫెడ్ డిఎం గౌరీ నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు రణధీర్, ఏఈఓ రాజేంద్రప్రసాద్, ఎంఏఓ సంతోష్ పాల్గొన్నారు.

# బద్వేల్ టిడిపి ఇన్చార్జి ఇక లాంచనమే.

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి టిడిపి ఇన్చార్జి ఖాయం?**

**ఇంచార్జ్ పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు నిర్ణయం**

**బద్వేలు మాజీ మంత్రి దివంగత వీరారెడ్డి కుటుంబం నుంచి పగ్గాలు పోయినట్లే ?**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి ఇక లాంచనమే అని చెప్పాలి సూర్యనారాయణ రెడ్డికి బద్వేల్ టిడిపి పగ్గాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓడిపోవడం జరిగింది ఇప్పటి బద్వేలు టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీని నడిపించడంలో చాలావరకు విఫలమయ్యారని అధిష్టానం గుర్తించింది తాజాగా గత శనివారం జరిగిన ముఖ్యమంత్రి సమావేశానికి కడప జిల్లా నుండి అందరూ ఎమ్మెల్యేలు పార్టీ ఇన్చార్జిలు హాజరయ్యారు కానీ బద్వేల్ నుంచి విజయమ్మ రితీష్ రెడ్డిలు హాజరు కాలేదు కారణం వారికి పిలుపు లేకపోవడమే సమావేశం జరుగుతున్న విషయం కూడా వారికి తెలియలేదు విజయమ్మ ఆమె తండ్రి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి మృతి చెందిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేకపోయింది ఒకప్పుడు బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది వీరారెడ్డి మృతి చెందిన తర్వాత ఆ వైభవం లేకుండా పోయింది 2009 నుంచి బద్వేలు అసెంబ్లీ రిజర్వ్ అయింది రిజర్వ్ అయిన తర్వాత తాజాగా 2024 ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ ఓడిపోతూనే వస్తుంది 2024

ఎన్నికల్లో మాజీ ఇరిగేషన్ అధికారి రోశన్న బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఆయనకు పూర్తి మద్దతు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది 2024 ఎన్నికల్లో కూటమి హావ రాష్ట్రమంతా వీచిన బద్వేల్ లో మాత్రం వైసీపీ అభ్యర్థి విజయం సాధించారు కడప జిల్లాలో వైసిపి పాగా వేయకుండా చూడాలని ముఖ్యమంత్రి గట్టిగా నిర్ణయించారు అందులో భాగంగా బద్వేల్ లో టిడిపి ఇంచార్జ్ మార్పు కోసం ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలిసింది బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ ప్రస్తుత డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి ని బద్వేలు

తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం శనివారం జరిగిన కడప జిల్లా పార్టీ ఎమ్మెల్యేల వద్ద బద్వేలు నియోజకవర్గ విషయంపై ప్రత్యేకంగా మాట్లాడినట్లు సమాచారం క ఇది ఇలా ఉండగా సూర్యనారాయణ రెడ్డికి డీసీసీబీ చైర్మన్ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితీష్ రెడ్డి ప్రమేయం ఏమాత్రం లేదని పార్టీలోని వారు చెపుతుంటారు ప్రస్తుతం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి పార్టీ నడిపించడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు

**డాక్టర్ మల్లు రవి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**ఉదయం న్యూస్ వనపర్తి**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ."హస్తం" హవ దాదాపు 90% మున్సిపాలిటిలపై ఎగిరిన మూడు రంగుల జెండా.రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన.మంత్రి వాకిటి శ్రీహరి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా హస్తం హవ కొనసాగింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పెబ్బేరు, వనపర్తి మున్సిపాలిటీలను సైతం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా వారిని అభినందించారు.మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని తాను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.

# పురోహితులకు రక్షణ కల్పించండి ఓ అర్చకుడిలా ఆవేదన

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల రాజానగరం సమాజంలో అర్చకత్వాన్ని దైవాన్ని నమ్ముకొని విధులు నిర్వహిస్తున్న పురోహితులకు రక్షణ కల్పించాలని సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామానికి చెందిన తంబళ్ల వీరయ్య శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ మండలం నల్లగట్ల గ్రామంలోని శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయనపై జరిగిన దాడిని వివరిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. 45 సంవత్సరాలుగా అర్చక వృత్తిని దైవాన్ని నమ్ముకొని పురోహితునిగా జీవనం సాగిస్తున్నట్లు తెలియజేశారు. గత శివరాత్రి పండుగ రోజు నల్లగట్ల గ్రామంలోని ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో రాములవారికి పూజలు చేస్తూ హారతి ఇస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు తన పట్ల అన్యాయంగా అమర్యాదగా ప్రవర్తించి పూజలు చేస్తున్న తనను ఆటంకపరిచారని విలపించాడు. 45 సంవత్సరాల అర్చకత్వం 55 సంవత్సరాల వయసుగల తన పట్ల అవమానకరంగా వ్యవహరించి గుడిలో నుండి గెంటివేశారని తెలియజేశారు. 17 సంవత్సరాల వయసుగల చిన్న కుమారుడు ఇటీవల మృతి చెందగా దుఃఖంలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు నల్లగట్లలో తనపై జరిగిన దాడి మరింత కృంగదీసినదని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఈవో మరియు ప్రముఖులు తనకు తను చేసే అర్చక వృత్తికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని కన్నీటితో విలపించారు. వీరయ్య కుమారుడు తంబళ్ల దుర్గాప్రసాద్ శర్మ మాట్లాడుతూ వృద్ధుడైన తన తండ్రిపై జరుగుతున్న దాడిని తెలుసుకొని అక్కడికి వెళ్లి తాడి సంఘటనను సెల్ఫోన్ ద్వారా వీడియో తీస్తుండగా తనను విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచి వెంబడించారని దుర్గాప్రసాద్ విలపించారు. గతంలో తన పెదనాన్నను సైతం చిత్రహింసలకు గురి చేశారని తన తమ్ముడు మృతి చెందిన సంఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని దైవాన్ని నమ్ముకొని అర్చక వృత్తి చేస్తున్న తమను వేధించడం పట్ల సమాజం ఎటువైపు వెళుతున్నదని విలపించారు. నల్లగట్ల గ్రామంలో రెండు దేవాలయాలు ఉండేవని ఒకద

దేవాలయం నిర్మాణానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్నదని కేసు వాపస్ తీసుకోవాలని బెదిరించినట్లు తెలియజేశారు. ఒక గుడికి సంబంధించి పూలదోచినవారు ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని కుల దూసిన గుడి నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రస్తుతం ఉన్న గుడిపై ఉన్న కోర్టు కేసును వాపస్ తీసుకుంటామని చెప్పినప్పటికీ వినకుండా తమను అవమానకర రీతిలో దాడులు చేయడం దూషించడం అన్యాయమని విలేకరుల ముందు కుటుంబ సభ్యులు విలపించారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు తమ అర్చక వృత్తికి తమకు తగిన రక్షణ కల్పించాలని వీడియో మూలకంగా మీడియా ముందు విలపించారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యా అధికారులు చా. శేష శయనా రెడ్డి, న్యామతుల్ల తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ..విద్యా హక్కు చట్టం 2026-27 విద్యా సంవత్సరానికి, ఉచిత విద్య హక్కు చట్టం 2009 కింద.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,వర్గాల పిల్లలకు ప్రైవేట్ బడుల్లో 25 శాతం ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఉచిత విద్య అందించనున్నారు.ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు పాఠశాల ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆదాయం, కుల, నివాస, రేషన్, జనన, ఆధార్ వంటి ధృవ పత్రాలు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.ఆన్లైన్ లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఎంపికైన విద్యార్థులకు ఏ పాఠశాల అన్న విషయం చరవాణికి సందేశం వస్తుందని తెలిపారు. మరింత సమాచారం కోసం టోల్ఫ్రీ నంబర్ 1800425899 కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం డి వనిపెంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గోపాల్ తండ్రి బాల నరసింహుడు సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు.
అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

# చలివేంద్ర ఏర్పాటు.

**హోళగుంద, ఉదయం న్యూస్**




:మండల కేంద్రంలో స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా వీరేష్ శర్మస్వామి జ్ఞాపకార్థంగా తనయుడు శివకుమార్ భారత్ యుత్వంసంఘం గౌరవ అధ్యక్షులు శివ శంకర్ గౌడ చేతుల మీదుగా ప్రారంభించారు ఆధ్వర్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్ర కేంద్రాని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతి సంవత్సరంలాగానే మంగళవారం ఈ సంవత్సరం కూడా వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి బుక్ స్టాల్ విచ్చేసే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మరియు మూడు నెలల పాటు చలివేంద్ర అందుబాటులో ఉంటుందన్నారు.

# భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు.

**హోళగుంద, ఉదయం న్యూస్:**



మండల పరిధిలో దేవరగట్టు కొండ గుహలో వెలసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అలాగే మండల కేంద్రంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ,దేవునికి పెద్ద ఎత్తున పూలమాలలతో అలంకరించారు.అదేవిధంగా దేవాలయాల్లో భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.మరియు ఎల్లార్తి హాజరత్ శేక్షవలి షాషావలి తాత,సద్గురు సాయిబన్న తాత దర్గలో భక్తులు ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించారు.సమ్మతగేరి గ్రామంలో శ్రీ ఆదిపరాశక్తి మరెమ్మ దేవి ఆలయం భక్తులతో దేవరగట్టు మల్లేశ్వర స్వామి కొండపైకి మెట్రో తమ మొక్కుబడునుఆదోని చెందిన రవి భక్తుడు తీసుకున్నాడు కిటకిటలాడాయి.దేవాలయనీకి వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.




# స్ఫూర్తిగా నిలవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి,**

ఫిబ్రవరి 17: ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగి తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్షలు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ పరిశీలించారు. స్కిల్ ఇండియా లో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద విద్యాలయంలో రిటైల్ ల్యాబ్ లో విద్యార్థులు శిక్షణ పొందుతుండగా, ఇంచార్జి కలెక్టర్ వారితో మాట్లాడారు. వ్యాపారంలో మెలకువలు, వివిధ అంశాల్లో విద్యార్థులు పొందిన అనుభవాన్ని వివరించారు. అనంతరం 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. అన్ని సబ్జెక్టులకు సంబందించిన సెలబస్ పూర్తి అయిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల పాఠాలు మరోసారి చదివి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ తరగతిలోని అంశాలు పై తరగతుల్లో ఇంకా వివరంగా ఉంటాయని తెలిపారు. ఇప్పుడే ప్రతి సబ్జెక్టు, పాఠాలపై మంచి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ విద్యాలయంలో చదివేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులు, ఆర్మీ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.

# అమావాస్య పత్రిక పూజలు

**హోళగుంద ఉదయం న్యూస్**



మండలం కేంద్రంలో కొండ గుహలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి అమావాస్య మంగళవారం ప్రత్యేక పూజలు జలాభిషేకం పంచామృత అభిషేకం ఆకు పూజ పెద్ద ఎత్తున పూలమాలతో అలంకరణలు గుడికి నైవేద్యం అర్పించి ఆలయ ధర్మకర్త రాజా పంపన గౌడ తనయుడు సిద్ధార్థ గౌడ పూజలు చేసి వచ్చిన భక్తులకు దేవాలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు

# పేద విద్యార్థుల బియ్యం ను బ్లాక్ మార్కెట్లో అమ్ము కున్న హెచ్ఎం ను సస్పెండ్ చేయాలి

**కౌతాళం ఉదయం న్యూస్**



:మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న హెచ్ఎం ను సస్పెండ్ చేసి అలాగే వంట ఏజెన్సీని రద్దు చేయాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్, రాయలసీమ యునైటెడ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హైస్కూల్ నందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంఈఓ శోభ రాణి కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థుల సంఘం నాయకులు కృష్ణ, ఖాజా రఘునాథ్, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టడం జరిగిందని దీన్ని ఆసరాగా తీసుకుని శివరాత్రి సందర్భంగా సెలవు దినాల్లో బియ్యంను ప్రైవేట్ వ్యక్తుల ద్వారా బ్లాక్ మార్కెట్లో అమ్మడం దుర్మార్గమని వాపోయారు.స్థానిక హెచ్ఎం ను విద్యార్థి సంఘాలు విలేకరులు ప్రశ్నించగా మమ్మల్ని అడగడానికి మీరు ఎవరు అని చెప్పి ప్రభుత్వం ఇచ్చిన జీవోను అడ్డం పెట్టుకొని సమాజం కోసం పనిచేసే వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు స బాబు అని వారు ప్రశ్నించారు. కాబట్టి ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులకు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పరిస్థితే..ఇక్కడ ఉందా...!?



మొన్న మొన్నటి దాకా..తెలంగాణలో ఎక్కడ చూసినా ఒకటే ప్రచారం..ఎన్నికలు ఎప్పుడు జరిగినా రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోతుందని, ప్రతిపక్ష బిఆర్ఎస్ బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుందని. కానీ..మొన్న జరిగిన పంచాయితీ కానీ, నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కానీ..ఆ ప్రచారం ప్రభావం ఎక్కడా కనిపించలేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ఆయన అన్ని రకాలుగా విఫలమయ్యారని, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలన కోసం ప్రజలు మళ్లీ ఎదురుచూస్తున్నారనే విధంగా పరిస్థితి ఉంది. ఎవరిని కదిలించినా..ఇదే మాట వినిపించేది. ప్రభుత్వ తీరు సరిగా లేదని, ఇలా అయితే..వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం ఓడిపోతుందని, అటు ప్రతిపక్షంతో పాటు, ఇటు అధికారపక్షం వారు కూడా చెప్పేవారు. అయితే..నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఈ ప్రచారంలో వాస్తవం లేదని తేలిపోయింది. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీ సాధించి ఆ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టింది. వివిధ కారణాల వల్ల రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కొన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి ఉన్న మాట నిజం. ముఖ్యంగా భారీగా అమలు చేస్తామన్న సంక్షేమపథకాలను అనుకున్న రీతిలో అమలు చేయకపోవడం, ఒట్టిపోయిన ఖజానా, కాంగ్రెస్ మంత్రుల అవినీతి, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, కొందరు నాయకులు రేవంత్‌రెడ్డిని నాయకుడిగా గుర్తించకపోవడం, అధికారపక్షంలోనే ప్రతిపక్షం ఉండడం తదితర కారణాల వల్ల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని పెంచుకుంటుందనే భావన వ్యక్తం అయింది. అయితే..ఇవన్నీ ప్రతిపక్ష బిఆర్ఎస్‌కు లాభించేలా లేవనేది నిన్నటి ఫలితాలతో తేలిపోయింది. గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన అరాచకాలు, అవినీతి, బంధుప్రీతిని, ఇతరత్రా సాగించిన దౌష్ట్యాలను ప్రజలు అంత తేలికగా మరిచిపోలేదని, ఆ పార్టీకి ఇప్పటికిప్పుడే అధికారాన్ని అప్పగించడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. బయట ప్రచారం జరుగుతోన్నంతగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలకు అసంతృప్తి లేదని, ఎంతో కొంత చేస్తున్నాడు..వాళ్ల కంటే మేలేననే భావన మెజార్టీ ప్రజల్లో ఉందని చెప్పవచ్చు. అయితే..ఈ స్థానిక ఎన్నికలే రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు కొలమానం కాదు. కానీ..ప్రస్తుతానికైతే ప్రచారం సాగుతోన్నంతగా ప్రజల్లో అసంతృప్తి మాత్రం లేదని ఘంటాపథంగా చెప్పవచ్చు. తెలంగాణలో జరుగుతోన్న విధంగానే ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై కూడా అసంతృప్తి ప్రచారం సాగుతోంది. ఇక్కడి ప్రజలు కూటమి పాలనపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఎంతో ఆశతో వారిని గెలిపిస్తే..చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వారి అంచనాలను అందుకోవడం లేదని వైకాపాతో పాటు ఆ పార్టీకి మద్దతు ఇచ్చే వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. అయితే ఆశ్చర్యకరంగా వారికి టిడిపిలోని కొందరు అసంతృప్తి వాదులు గొంతు కలుపుతున్నారు. వాస్తవానికి వైకాపా నేతలు చేసే ప్రచారం కంటే టిడిపిలోని కొందరు నేతలు, కొందరు కార్యకర్తలు చేస్తోన్న అతి మాత్రం ప్రజల్లోకి నేరుగా వెళుతోంది. ఐదేళ్ల జగన్ అరాచకం, అవినీతి తరువాత ఈ ప్రభుత్వం అతను చేసిన విధ్వంసాన్ని కొద్దికొద్దిగా మార్చుకుంటూ వస్తోంది. అయితే ఈ పాలన కొందరికి నచ్చడం లేదు. ఆకస్మికమైన మార్పులు కోరుకుంటున్నవారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిదానంగా, నిర్మాణాత్మకంగా చేస్తోన్న పాలనపై విసుగు చెందుతున్నారు. ఉదాహరణకు రాజధాని అమరావతి విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరు కొందరికి విసుగు, విరక్తిని తెప్పిస్తోంది. పదేళ్లపాటు రాజధాని అమరావతికి వెళ్లే కరకట్టరోడ్డును విస్తరించలేకపోవడం, సీడ్‌యాక్సిస్ రోడ్డు కోసం భూమిని సేకరించలేకపోవడం వంటివి దీనికి ఉదాహరణలు. అదే విధంగా పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం, కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించలేకపోవడం, గతంలో టిడిపి పార్టీ సానుభూతిపరులంటూ తొలగించిన పెన్షన్లను ఇంకా పునరుద్ధరించలేకపోవడం, ఎమ్మెల్యేల, మంత్రుల అవినీతి, భూముల కేటాయింపు వ్యవహారాలు ఈ ప్రభుత్వంపై ప్రజల్లో కొంత అసంతృప్తిని రేకెత్తిస్తున్న మాట నిజమే కానీ..వైకాపా, టిడిపిలోని కొందరు చేసేంత అసంతృప్తి అయితే లేదని చెప్పవచ్చు. తెలంగాణలో రేవంత్‌రెడ్డిపై ఎటువంటి ప్రచారం జరిగిందో..ఇక్కడ కూడా అదే విధమైన ప్రచారం జరుగుతోంది. అయితే..ఇక్కడ మున్సపల్, స్థానిక ఎన్నికల్లో టిడిపి కూటమి గెలిచినా..అది సార్వత్రిక ఎన్నికల ఫలితాలను ప్రతిఫలించదు. అది రేవంత్‌రెడ్డి, చంద్రబాబుకూడా వర్తిస్తుంది. ప్రస్తుతానికైతే రెండు ప్రభుత్వాలపై సాధారణమైన అసంతృప్తి ప్రజల్లో ఉంది. అది ఇంకా గేట్లను తాకలేదు. అది ఉధృతం కాకుండా చూసుకోవాల్సింది ఆయా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలే.

# రాజ్యసభ సీట్ల పంపకాలు ఎలా...!?

రాష్ట్రంలోని అధికార కూటమిలో ఇప్పుడు రాజ్యసభ సీట్ల పంపకంపై చర్చ జరుగుతోంది. ఈ ఏడాదిలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. వైకాపా నుంచి రాజ్యసభకు ఎంపికైన అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్‌లతో పాటు ఏడాది క్రితం జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి నుంచి ఎన్నికైన సానా సతీష్ పదవీకాలం ఈ జూన్‌కు ముగుస్తోంది. దీంతో..వీరి స్థానంలో కొత్తవారిని ఎన్నుకుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైకాపాకు చెందిన పలువురు రాజ్యసభ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. వీరిలో కొందరు టిడిపిలో చేరగా మరి కొందరు బిజెపిలో చేరారు. వైకాపా నుంచి రాజ్యసభకు ఎన్నికైన తెలంగాణకు చెందిన ఆర్.కృష్ణయ్య బిజెపిలో చేరి మరోసారి ఎన్‌డిఏ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. ఆయనతో పాటు పార్టీ మారిన బీద మస్తాన్‌రావు టిడిపిలో చేరి మరోసారి ఎన్నిక అవగా, మరో సభ్యుడు మోపిదేవి వెంకటరమణ తన పదవికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. ఆయన స్థానంలో టిడిపి సానా సతీష్‌ను ఎంపిక చేసింది. అదే సమయంలో వైకాపాలో నెంబర్ టూగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్‌సాయిరెడ్డి తన పదవికి, వైకాపాకు రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో బిజెపికి చెందిన పాకా సత్యనారాయణకు రాజ్యసభ్యత్వం వరించింది. కాగా ఇప్పుడు మరో నాలుగు స్థానాలు ఖాళీ కానుండడంతో..ఈసారి ఎవరెరికి అదృష్టం దక్కుతుందో చూడాలి.

ఏ పార్టీకి ఎన్ని...?

మొత్తం నాలుగు స్థానాలు ఖాళీలు ఉండగా అధికార ఎన్‌డిఏ కూటమి నుంచి పోటీ గట్టిగానే ఉంది. ఈసారి బిజెపికి ఇవ్వాల్సిన అవసరం లేదని టిడిపి నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు. గతంలోనే వారికి రాష్ట్రంలో ఉన్న బలం కంటే ఎక్కువ సీట్లు ఇచ్చామని, ఈసారి ఖాళీ అయిన నాలుగు స్థానాల్లో మూడు స్థానాలు టిడిపికే కేటాయించాలని, ఒకటి జనసేనకు ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పోయిన సారి బిజెపికి ఇచ్చారని, ఇప్పుడు మాత్రం మొత్తం తమకే కేటాయించాలనే వాదనను వారు తెస్తున్నారు. ప్రతిసారి బిజెపికి ఇచ్చుకుంటూ పోతే..పార్టీకి ఇబ్బందని, ఎన్నిసార్లు వారికి ఇస్తారని, ఈసారి మాత్రం మొత్తం టిడిపికి, జనసేనకే కేటాయించాలని కోరుకుంటున్నారు. అయితే..ఇది అయ్యే పని కాదని, ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడుపై బిజెపి పెద్దలు ఒత్తిడి తెస్తారని, ఈసారి బిజెపికి ఒకటి, జనసేనకు ఒకటి, టిడిపికి రెండు స్థానాలు దక్కే అవకాశాలు ఉన్నాయనే భావన రాజకీయవర్గాల్లో ఉంది. అయితే..టిడిపి రెండు దక్కితే వాటి కోసం పార్టీలో గట్టిపోటీ ఉంది. ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సానా సతీష్‌కు మళ్లీ కేటాయి స్తారంటున్నారు. మరో స్థానాన్ని లోకేష్ సన్నిహితుడు కిలారి రాజేష్‌కు ఇస్తారనే అభిప్రాయం ఉంది. దీంతో..రెండు స్థానాలు ఇప్పటికే భర్తీ అయిపోయాయని, తమకు అవకాశాలు దక్కే అవకాశమే లేదని పార్టీలోని సీనియర్లు భావిస్తున్నారు. బీసీ, ఎస్సీ కేటగిరిలో సీనియర్ నాయకులు తమను చంద్రబాబు రాజ్యసభకు పంపుతారని ఆశిస్తున్నారు. అయితే..వారి ఆశలు నెరవేరే పరిస్థితి కనిపించడం లేదు. బిజెపి పెద్దల ఒత్తిడి ఢిల్లీ నుంచి మరో పారిశ్రామిక వేత్తకానీ, కేంద్ర బిజెపి నేతలు కానీ మళ్లీ దిగుమతి అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు జనసేనకు ఒక స్థానం దక్కితే..అది లింగమనేని రమేష్‌కు దక్కుతుందని ప్రచారం జరుగుతోంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నులిపురుగులను నులిమేద్దాం... ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందాం

**మద్దికేర:ఉదయం న్యూస్:**



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ శ్రీ లక్ష్మి మరియు మండల విద్యాధికారి రంగస్వామి స్థానిక పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు స్థానిక సెంట్రల్ స్కూలు మరియు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల,కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఆరోగ్య విద్య పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాలని,దీనిపై ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మాత్రలు 1 నుండి 19 సంవత్సరంలోపల పిల్లలందరూ భోజనాంతరం కొరికి నమిలి మింగాలని తెలిపారు. నులిపురుగుల నిర్మూలన వల్ల పిల్లలలో,కిషోర్ బాలికలలో పోషకాహార లోపం,రక్తహీనత నివారించవచ్చని,శారీరకంగా, మానసికంగా ఎదుగుదల జరుగుతుందని తెలిపారు. అనంతరం చేతుల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ఆరోగ్య విద్య అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, పాఠశాల అధ్యాపకులు,కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీదేవి,సరస్వతి,విజయ్, హెల్త్ ప్రొవైడర్ అంజలి,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం అధికారుల తప్పిదానికి అటవీ శాఖ ఉన్నతాధికారి బలి- అన్యాయం

**ఆత్మకూరు ఉదయం న్యూస్**

తప్పు ఒకరిది- తప్పించింది మరొకరిని ఎటి సి ఏ నిబంధనలు పాటించడమే ఆ అధికారి తప్పిదమాసమతా సైనిక్ దళ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సగినాల సురేష్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న. నంద్యాల జిల్లా సమతా సైనిక దళ్ ఉపాధ్యక్షుడు సగినాల సురేష్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, లీగల్ అడ్వైజర్ వాడాల రవికుమార్, ప్రజా సంఘాల నాయకులు శ్రీశైలంలో ఎన్నో తప్పిదాలు చేసిన ప్రభుత్వ శాఖలను వదిలిపెట్టి ఒక దళిత ఫారెస్ట్ అధికారిని బదిలీ చేయడం అనేది మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీశైలం భక్తులకు ఎలా కాపాడాలి అనే విషయాము అధికార పార్టీ నిర్లక్ష్య వైఖరి, అంతేకాని దళిత ఆఫీసర్ ను బదిలి చేయడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైల మహా క్షేత్రంలో జరిగిన దేవస్థాన అధికారుల తప్పిదానికి అటవీ శాఖ ఉన్నతాధికారిని బాధ్యుణ్ణి చేస్తూ బదిలీ వేటు వేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనెల 8వ తేదీ నుంచి శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. కాగా అంతకు ముందే రెండు నెలల క్రితం నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వులో పెద్దపులుల అంచనా ప్రక్రియ కొనసాగింపకు (ఎన్ టి సిఏ ) నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (తేదీలు)



నిర్ణయించింది. ఆ నిబంధనల మేరకు శ్రీశైలం టైగర్ ప్రాజెక్ట్ బిల్డు డైరెక్టర్ బి.విజయకుమార్, ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేశ్ అప్పావ్ ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ ప్రకారం నడుచుకున్నారు. అయితే శ్రీశైలం వెళ్లే పాదయాత్ర చేసే భక్తులకు నల్లమల అడవిలో అడ్డంకులు కల్పించారన్న సాకుతో శ్రీశైలం టైగర్ ప్రాజెక్ట్ విజయ్ కుమార్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఉరుము విరిగి మంగళం మీద పడ్డట్టు దేవస్థానం అధికారుల తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి దళిత సామాజిక వర్గానికి చెందిన అటవీశాఖ అధికారి బి.విజయ్ కుమార్ పై బదిలీ వేటు వేయడం తో ఆయనకు మద్దతు తెలుపుతూ సమతా సైనిక్ దళ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సగినాల సురేష్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, లీగల్ అడ్వైజర్ ఢ న్యాయవాది వాడాల రవికుమార్, పర్యావరణ ప్రేమికులు, దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. శ్రీశైలం దేవస్థానం ఈవో, దేవస్థాన రెవెన్యూ విభాగం అధికారి, ప్రభుత్వ పెద్దలు శివ భక్తులపై లాఠీచార్జ్ చేసిన సివిల్ పోలీసులపై చర్యలకు పూనుకోవాల్సి ఉండగా, అందుకు సాహసించలేక దళిత సామాజిక వర్గానికి చెందిన నంద్యాల జిల్లా అటవీ సంరక్షణ అధికారి మరియు ప్రాంతీయ సంచాలకులు బి.విజయ్ కుమార్ (ఐఎఫ్ఎస్ )ను బదిలీ చేయడాన్ని సమతా సైనిక నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఖండిస్తున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి బి.విజయకుమార్ మాట్లాడుతూ నేను భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నాకు ఆదర్శమని, భారత రాజ్యాంగం ప్రకారము కష్టపడి ఉద్యోగం తెచ్చుకోవడం జరిగిందని, నా విధి నిర్వహణలో ఎటువంటి తప్పిదాలు చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయనని అన్నారు.

## పిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 17 :**



రేపటి మెరుగైన సమాజం కోసం నైతిక విలువలతో కూడిన సమాజ స్థాపనే ధ్యేయంగా స్థాపించబడిన కె.ఎన్.ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పిడుగురాళ్ళ కొండమోడులో నడుపబడుచున్న పిఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు నిర్వహణలో పెర్వేల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, డాక్టర్ నివేద్ సాయి (ఎండి) జనరల్, పిడుగురాళ్ల ప్రైవేట్ స్కూల్స్ డైరెక్టర్స్ పి.జె.ధన్, మూల్పూరి వెంకటరామయ్య, నలగాటి నాగేశ్వరరావు, ఇంటూరి గంగాధర్, నిడుబ్రోలు వెంకట్రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు,డ్రాన్స్ లు,స్క్రిట్ లు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ మాట్లాడుతూ కెఎన్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు విద్యను అందిస్తున్నామని, నామమాత్రపు ఫీజులతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సామాన్య విద్యార్థులతో అసామాన్య ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కనుక, విద్యార్థులను దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదని, దూరప్రాంత విద్యార్థుల కొరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోలపై పని ఒత్తిడిని తగ్గించాలి

**తహసిల్దార్ కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన వీఆర్వోలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

వీఆర్వోల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోలు తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రోజున నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ విఆర్వోలు పని ఒత్తిడి వలన యాక్సిడెంట్లు పాలవడం,కొంతమంది ఆత్మహత్యలకు పాలవడంతో అధికారుల వైఖరిపై రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు మంగళవారం రోజున రాష్ట్రంలోని అన్ని తహసిల్దార్ కార్యాలయల వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టుతున్నట్లు వారు తెలియజేశారు. అలాగే చనిపోయిన వీఆర్వోలకు సంతాపం తెలియజేస్తూ,వారి కుటుంబాలకు సంఘీభావంగా ఉంటామని తెలియజేస్తూ రాష్ట్రంలో పనిచేస్తున్న వీఆర్వోలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని,ఎవరు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మీకు అండగా ఉంటుందని తెలియజేయడానికి ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలియజేశారు. శాఖల పరంగా జాబ్ చార్ట్ ప్రకారం ఏ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలో కూడా



స్పష్టత లేకుండా ఒకేసారి అన్ని విధులు చేయాలని ఒకపక్క రెవెన్యూ, మరోపక్క జివిస్డబ్ల్యుఎస్ అధికారులు ఎవరికి వారు,వారు చెప్పిన పని చేయాలని ఒత్తిడి చేయడంతో చాలామంది వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. ఈ విధంగా గ్రామ రెవెన్యూ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున,వర్క్ టూ రూల్ అమలు చేస్తామని అప్పటికి అధికారులు స్పందించకపోతే,రాష్ట్ర సంఘ నిర్ణయం మేరకు ఏ కార్యచరణకు పిలుపునిచ్చిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. తప్పులు తడకలుగా ఉన్న పాస్ పుస్తకాలు పంపిణీ నిలుపుదల చేసి తప్పులను సరి చేసిన తర్వాతే రైతులకు ఇబ్బంది లేకుండా కొత్త పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలని ఒక మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుని అధికారులను ఆదేశిస్తే ముఖ్యమంత్రి ఆశయాలు కూడా నెరవేరకుండా, వీఆర్వోలకు రైతుల నుండి సమాచారం తీసుకోవడానికి, తప్పులు సరిచేయడానికి కావలసిన సమయం ఇవ్వకుండా మరల అధికారులు గత ప్రభుత్వంలో జరిగిన తప్పుల్ని సరిగ్గా సరి చేయకుండా మరల మాతో తప్పులు చేయించి రైతులకు తప్పులు తడకలుగా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తే రైతులు కూటమి ప్రభుత్వాన్ని కూడా విమర్శించడం జరుగుతుందని,విఆర్ఓ లను కూడా దోషులుగా చూడడం జరుగుతుందని,

అందువలన కిందిస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రీసర్వే మరియు రీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు ఎటువంటి తప్పులు లేకుండా సరిగ్గా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు, సర్వేయర్లకు తగిన సమయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. అదేవిధంగా వీఆర్వోల సమస్యలపై కూడా వెంటనే మాతో చర్చించి మా సమస్యలు పరిష్కారానికి కూడా కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కాశీ రంగస్వామి, నవీద్ పటేల్ రెడ్డి,గోపాలకృష్ణ,రంగన్న, భార్గవ్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



**ఈ నెల 21న వినుకొండ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం హెలిపాడ్, సభాస్థలాన్ని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.**

# ప్రభుత్వము గంజాయి సారా డ్రగ్స్ అరికట్టడంలో విఫలమైంది

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



డ్రగ్స్ ను వ్యతిరేకించి చంపబడిన పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి. ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, మాట్లాడుతూ దేశం లో ఎక్కడ చూసినా మహిళలపై దాడులు. లైంగిక వేధింపులు. ఆడపిల్లలను కిడ్నాప్ లుజన్మనిచ్చిన తల్లి తండ్రులు అని కూడా చూడకుండా దారుణంగా చిత్రహింసలు. చంపడం రక్తసంబంధం పైన కక్షలుఇవాన్నీ మద్యం డ్రగ్స్ కారణంగా. జరుగుతున్నాయనిఈ ఘోరాలపైన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు ఈ మధ్యకాలంలో గండికోటలో అమ్మాయిని చంపితే ఇంతవరకు చంపిన వారిని పట్టుకున్న పాపాన పోలేదు ఈ రకంగా ఆడవారిని చంపుతా ఉంటే ప్రభుత్వము విచారణ పేరుతో కేసులను పట్టించుకోకుండా వదిలివేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఇదే రకంగా ప్రభుత్వం కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐద్వా మహిళల సమీకరించి ఆందోళన చేపడతామని ఫిబ్రవరి 26 బద్వేల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా సదస్సు జరుగును. బద్వేల్ పట్టణంలో ఉన్న మహిళలందరూ సదస్సు కు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం పట్టణ గౌరవాధ్యక్షు లుకె. శ్రీనివాసులు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు గౌసియా బేగం బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షురాలు మోక్షమ్మ బాలమ్మ, మస్తాన్ బి, పోరుమామిళ్ల పట్టణ ఐద్వా నాయకురాలు బీబి, మేరీ, ఓబుళమ్మ, కమిటీ సభ్యులురాలు రోషమ్మ లక్ష్మి కాంతమ్మ, రామాలక్షుమ్మ, సుబ్బలక్షుమ్మ, సుప్రజ సీఐటీయూ పట్టణ కొకన్వీనర్ కొండయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సురేష్ బాబు పాల్గొన్నారు.

# నూతనంగా ఎంపికైన వార్డు సభ్యులకు శిక్షణ

## ఎంపీడీవో జి. కృష్ణయ్య

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కోహెడ మండల పరిషత్ కార్యాలయం లో గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు గ్రామ పరిపాలన పై శిక్షణ కార్యక్రమం. అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.కృష్ణయ్య ప్రారంభించారు. ఎంపీఓ రవీందర్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, టీవోటీలు బాలాజీ. అశోక్, కుమారస్వామి, మాధవి, వార్డు సభ్యులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి బ్యాచ్ లో కోహెడ గ్రామపంచాయతీ, సముద్రాల, ఆరేపల్లి, బస్వాపూర్, బత్తులవానిపల్లి, సీసీపల్లి, ధర్మసాగర్ పల్లి, ఎర్రగుంటపల్లి, గోట్లమిట్ట, కాచాపూర్ ఎన్నికైన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ కై చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ.

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



ఆత్మకురు పట్టణంలోనీ ప్రభుత్వ హై స్కూల్ నందు వైద్య సిబ్బంది జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పట్టణం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఔకు. ఓబులేసు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఔకు. ఓబులేసు మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు తీసుకోవాలని చిన్నారులకు తెలిపారు. ఈ టాబ్లెట్ వేసుకోవడం వలన పిల్లలలో పోషక ఆహార లోపం రక్తహీనత నివారిస్తుందన్నారు. శారీరక మరియు మానసిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని పట్టణ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఔకు. ఓబులేసు తెలియజేశారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఈ నెల 24వ తేదీన మరల ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఔకు. ఓబులేసు, కళాశాల ప్రధానోపాధ్యాయుడు దేవానంద్, వైద్య సిబ్బంది ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, మల్లేశ్వరి, ఆశ కార్యకర్తలు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్ గ్రామ శివారులో పెద్దపులి సంచారం .. ...

**మూడు ఆవు దూడలు మృతి...గ్రామ రైతులు భయాందోళనలో**

**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**



ఫిబ్రవరి 17 : సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో పెద్దపులి సంచారం స్థానికంగా తీవ్ర భయాందోళనలో గ్రామ ప్రజలు . ప్రక్కన ఉన్న సిద్దిపేట జిల్లా నుండి అటవీ మార్గం ద్వారా ఈ పులి తిప్పాపూర్ గ్రామ పరిధిలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది...గత రెండు రోజులుగా గ్రామ శివారులో పెద్ద పులి సంచరిస్తున్నట్లు ఆనవాలు కనిపివ్వడంతో రైతులు భయందోళనలో ఉన్నారు ఇప్పటికే మూడు ఆవు దూడలపై దాడి చేసి చంపివేయడంతో. పశువుల కళేబరాలను చూసిన రైతులు భయాందోళనతో అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పులి అడుగుజాడలను పరిశీలించారు. పులి సంచారం వాస్తవమేనని ధృవీకరించారు అధికారులు, గ్రామ ప్రజలు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..ముఖ్యంగా రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లకూడదని, రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పులిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

# విశిష్ట నంబర్ తోనే పిఎం కిసాన్ పథకం వర్తింపు

**తుగ్గలి:ఉదయం న్యూస్**



రైతులకు సంబంధించిన విశిష్ట నెంబర్ తోనే పీఎం కిసాన్ పథకం వర్తిస్తుందని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. మంగళవారం రోజున కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 87 శాతం పంట నమోదు పూర్తయిందని,మిగిలిన రైతులు ఫిబ్రవరి 20 లోపు పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలియజేశారు. మండలంలోని గల రైతులు విశిష్ట సంఖ్య కొరకు గ్రామాల పరిధిలోని గల ఆర్ఎస్కే సిబ్బందిను సంప్రదించాలని తెలియజేశారు. మండల వ్యాప్తంగా 3000 మంది రైతులు విశిష్ట సంఖ్యను చేయించుకోలేదని,కావున రైతులందరూ త్వరితగతిన ఆర్ఎస్కే లను సంప్రదించి విశిష్ట నంబర్ను చేయించుకోవాలని ఆయన తెలియజేశారు. కావున రైతులందరూ విశిష్ట సంఖ్యను ఏర్పాటు చేసుకొని అధికారులకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు తెలియజేశారు.

# బద్వేలు పట్టణంలో మౌళిక సదుపాయాల మెరుగుపరచాలి:

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి సభ్యుల సమావేశంలో అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేలు మునిసిపాలిటీ ఏర్పడి 15 సంవత్సరాలు జరిగినా నేటికీ పట్టణం లోగల ప్రజలకు మౌళిక సదుపాయాల పూర్తిగా అందలేదని,శానిటరీ వర్కర్ల సంఖ్య పెంచి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని,యన్.జి.ఒ కాలనీలో ఉన్న పబ్లిక్ పర్పస్ 96 సెంట్లలో పార్కు,లైబ్రరీ చెన్నంపల్లె వద్ద స్టేడియం ఏర్పాటు చేయాలన్నారు. ఆవాజ్ కమిటి పట్టణ అధ్యక్షులు యస్.ఎ.అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ పట్టణం లోని వీధుల రోడ్లు ఆక్రమణలకు గురవుతున్నాయని, రోడ్లు గుంతలు పడి,డ్రైనేజీలు లేక వాహనదారులు,పాదచారులు అనేక ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారని, పట్టణంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు టైఫాయిడ్ లాంటి దోమకాటు జ్వరాలతో బాధపడుతున్నారని సంబంధిత అధికారులు వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధాన కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని ప్రధాన రోడ్లలో సాయంత్రం 5 గంటల తర్వాత ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నదని ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా సంబధిత అధికారులు చర్యలు చేపట్టాలని, పట్టణానికి మధ్యలో ఉన్న నాగులచెరువును మధ్యలో బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటుచేసి వినోద పర్యాటక చెరువుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు,కోశాధికారి పాలేటి శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు, గనుమంతు రాజేష్ కుమార్,షేక్ మాహీర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# భోజనం తర్వాత ఆసనాలు







ఈ రోజుల్లో జీర్ణ సమస్యల కారణంగా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. భోజనం తర్వాత కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఉద్యోగాల్లో ఒత్తిడి పెరగడం, చెడు ఆహార అలవాట్లు, లైఫ్‌స్టైల్ మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది జీర్ణ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. చిన్నవయస్సులో ఉన్నవారు కూడా.. తిన్న ఆహారం సరిగ్గా అరిగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అజీర్తీ, కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. జీర్ణవ్యవస్థను గాడిలో పెట్టుకోవడానికి, జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి.. కొన్ని యోగాసనాలు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. భోజనం చేసిన తర్వాత.. కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ సక్రమంగా జరగడమేకాదు, బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేయండి.

వజ్రాసనం.. తిన్న ఆహారం సరిగా జీర్ణంకాక కడుపుబ్బరం, తేన్పులతో బాధపడుతున్నారా? అయితే వజ్రాసనం వేయటం సాధన చేయండి. ఇది మలద్వారం, జననాంగాలకు మధ్య ఉండే వజ్రనాడిని ప్రభావితం చేస్తుంది. వజ్రాసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను తిన్నగా చాచి కూర్చోవాలి. ఒకదాని తర్వాత మరో కాలును మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి తీసుకురావాలి. పాదాలను పిరుదుల కిందికి తీసుకురావాలి. మడమలు ఎడంగా ఉంచుతూ.. బొటనవేళ్లు తాకేలా చూసుకోవాలి. అరచేతులను మోకాళ్ల మీద ఆనించి ఉంచాలి. శరీర బరువు పిరుదుల మీద సమానంగా పడేలా చూసుకోవాలి.

తల, వెన్నెముక నిటారుగా ఉంచాలి. కళ్లు మూసుకొని నిదానంగా శ్వాసను తీసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉండి తిరిగి మామూలు స్థితికి చేరుకోవాలి. వజ్రాసనం వేసేటప్పుడు ధ్యాసను శ్వాస మీద కేంద్రీకరించాలి.

ఊర్ధ్వ ప్రసారిత పదాసనం.. ఈ రివర్స్ భంగిమ.. మీ జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి అద్భుతమైన మార్గం. రక్త ప్రవాహాన్ని రివర్స్ చేయడం ద్వారా.. మీ పేగుల నుంచి వ్యర్థాలు, వాయువులు తరలించడానికి గురుత్వాకర్షణ సహాయపడుతుంది. ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం వంటి జీర్ణక్రియ సమస్యలు తగ్గుతాయి. ఊర్ధ్వ ప్రసారిత పదాసనం వేయడానికి.. మీరు గోడకు దగ్గరగా నేల మీద వెలకిలా పడుకోండి. ఆ తర్వాత గోడకు కాళ్లను ఆనించి ఉంచండి. మీ చేతులను చాపి విశ్రాంతి తీసుకోండి. సాధారణంగా శ్వాస తీసుకుంటూ.. 5 నుంచి 10 నిమిషాల వరకు ఈ ఆసనంలో ఉండండి.?

సుప్త బద్ధకోణాసనం.. ఈ సున్నితమైన భంగిమ ఉదర అవయవాలను ప్రేరేపిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇది పొత్తికడుపు, పొత్తికడుపులో ఉద్రిక్తతను కూడా విడుదల చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వెలకిలా పడుకుని.. మీ అరికాళ్లను దగ్గరకు తీసుకురండి.

మీ మోకాళ్లను బయటకు విస్తరించండి. చేతులను పొట్టపై ఉంచి. 5 నుంచి 10 నిమిషాల పాటు ఈ స్థితిలో ఉండండి.

గోముఖాసనం... ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం.. పొత్తికడుపు కండరాలను విస్తరించి, వాటి పనితీరును మెరుగుపరుస్తుంది, కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ఈ ఆసనం వేయడానికి.. ముందుగా కాళ్లను నేలకి సమాంతరంగా చాచి కూర్చోవాలి. తర్వాత కుడి మడమను ఎడమ కాలి తుంటిభాగం తగిలేలా, ఎడమ మడమను కుడికాలి తుంటిభాగానికి దగ్గరగా తీసుకురావాలి.

రెండు మోకాళ్లు ఒకదానిపై ఒకటి వచ్చేలా చూసుకోవాలి. ఒత్తిడి లేకుండా కాళ్లను సర్దుబాటు చేసుకుంటూ వెన్నెముక నిటారుగా ఉంచాలి. శ్వాస మామూలుగా తీసుకుంటూ.. రెండు చేతులను వీపు వెనక్కి పెట్టి రెండు చేతుల వేళ్లనూ లాక్ చేయాలి.

తల, వెన్నెముక నిదానంగా ఉండేటట్లు సరిచేసుకోవాలి. ఈ ఆసనంలో నిమిషం పాటు ఉండాలి.

# బాదం ఎక్కువగా తింటున్నారా..?




డ్రైఫ్రూట్స్‌లో బాదం గురించి స్పెషల్‌గా చెప్పనవసరం లేదు. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, ఒమేగా–3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

బాదంలోని విటమిన్ ఇ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. చర్మంలోని కొల్లాజెన్‌ను రక్షించి చర్మం ఎక్కువ కాలంపాటు యవ్వనంగా ఉండేలా చేస్తుంది. వీటిని రోజూ తింటే.. క్యాన్సర్, అల్జీమర్స్ లాంటి భయానక వ్యాధులనూ నిరోధిస్తుంది. బ్లడ్ షుగర్ స్థాయిని నియంత్రిస్తుంది. అయితే, చాలామంది బాదం ఆరోగ్యానికి మంచిదనే ఉద్దేశంతో అతిగా తింటుంటారు. బాదం లిమిట్‌కు మించి తింటే.. అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జీర్ణ సమస్యలు ఎదురవుతాయ్.. బాదం పప్పులు అతిగా తింటే.. కడుబు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయి. బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. శరీరం ఫైబర్ ఎక్కువగా తీసుకోలేదు. మీ ఫైబర్ ఎక్కువగా తీసుకుంటుంటే.. నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకోండి. అయితే, బాదం అతిగా తినడం కూడా నివారించండి.

విటమిన్ ఇ మితిమీరిపోతుంది.. 100 గ్రాముల బాదంపప్పులో మీరు బాదం అతిగా తీసుకుంటుంటే.. మీ శరీరానికి ఎంత విటమిన్ ఇ అందుతుందో అర్థం చేసుకోండి. శరీరంలో విటమిన్ ఇ స్థాయిలు ఎక్కువైతే.. అతిసారం, బలహీనత, అస్పష్టమైన దృష్టి వంటి సమస్యలు ఎదురవుతాయి.

బరువు పెరుగుతారు.. బాదంపప్పులో ఫ్యాట్ కంటెంట్, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. సుమారు 100 గ్రాముల బాదంపప్పు మీకు 50 గ్రాముల కొవ్వును అందిస్తుంది, అయితే ఇందులో ఎక్కువ భాగం మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి గుండెకు ఆరోగ్యకరం. కానీ మీకు శారీరక శ్రమ తక్కువగా ఉంటే.. శరీర కొవ్వు పేరుకుపోతుంది.

కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది.. బాదం అతిగా తీసుకుంటే.. కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది. శరీరంలో కాల్షియం ఆక్సలేట్‌లు ఎక్కువగా ఉండి, స్రవించనప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. బాదంపప్పులో ఆక్సలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు, మీ కుటుంబ సభ్యుల్లో కిడ్నీ స్టోన్స్ సమస్య ఉంటే.. బాదం మితంగా తీసుకుంటేనే మంచిది.

అలెర్జీలు ఇబ్బంది పెడతాయ్.. బాదం గింజలను మితంగా తినడం వల్ల మీకు ఎలాంటి హాని ఉండదు. కానీ వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఎలర్జీ కారణంగా దద్దుర్లు, చర్మ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి, మీరు బాదం గింజలను తీసుకున్న తర్వాత అలెర్జీలను గుర్తిస్తే డాక్టర్‌ను కలవడం మేలు.

వ్యర్థాలు పేరుకుంటాయి.. బాదం పప్పులు అతిగా తింటే.. మీ శరీరంలో విష పదార్థాలు పేరుకునే ప్రమాదం ఉంది. ఈ నట్స్‌లో హైడ్రోసియానిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అతిగా తీసుకుంటే.. శ్వాస సమస్య, నరాల విచ్ఛిన్నం, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయి. గర్భిణులకు మరింత హానిచేస్తుంది.

# ఈ సమస్యలు ఉన్న వ్యక్తులు.. కాఫీ తాగొద్దు..!


కప్పు కాఫీ తాగనిదే చాలామందికి రోజు స్టార్ట్ కాదు. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి..బద్ధకాన్ని వదిలించుకోవడానికి..తలనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి.. రియాక్టివేట్ అవ్వడానికి కాఫీ తాగుతుంటారు. కాఫీ మితంగా తీసుకుంటే.. టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని, డిప్రెషన్, ఒత్తిడి కంట్రోల్ చేయడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు బరువు తగ్గడానికి తోడ్పడుతుందని అంటున్నారు.



అయితే, కాఫీ ప్రతి ఒక్కరూ తాగకూడదని నిపుణులు అంటున్నారు.

నిద్రలేమితో బాధపడే వ్యక్తులు.. నిద్రలేమి సమస్యతో బాధపడే వ్యక్తులు.. కాఫీని పూర్తిగా దూరం పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో అధికంగా ఉండే కెఫిన్ మీ నిద్ర చక్రానికి భంగం కలిగిస్తుంది. కెఫిన్ మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతుంది, తక్కువ నిద్రపోయినా మీరు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారు. ఇది మీరు పొందే లోతైన, స్లో–వేవ్ స్లీప్ మొత్తాన్ని కూడా తగ్గిస్తుంది, ఇది మరుసటి రోజు రిఫ్రెష్‌గా ఉండటానికి కీలకమైన దశ. మన మేల్కొనే సమయంలో మెదడులో ఉత్పత్తి అయ్యే నిద్రను ప్రోత్సహించే రసాయనమైన అడెనోసిన్ గ్రాహకాలను నిరోధించి.. కెఫిన్ మెదడును ప్రభావితం చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు.. కాఫీ తాగితే, వారి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

జీవక్రియ తక్కువగా ఉన్నవారు.. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కాఫీకి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతగా మానలేకపోతే.. ఉదయం పూట ఒక కప్పు మాత్రమే తాగాలని సూచిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ డ్రింక్స్ కొన్ని విటమిన్లు, ఖనిజాల శోషణను నిరోధిస్తాయి, ఇది దీర్ఘకాలంలో ఉబ్బరం, వాపుకు దారితీస్తుంది. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కెఫిన్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేరని నిపుణులు అంటున్నారు. దీంతో ఆందోళన, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు.



ఆందోళనతో బాధపడే వ్యక్తులు.. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ కొన్నిసార్లు భయాందోళన, వేగవంతమైన హృదయ స్పందన వంటి ఆందోళన లక్షణాలను ప్రభావితం చేస్తుంది. మీరు ఆందోళనతో బాధపడుతుంటే.. కాఫీకి దూరంగా ఉండండి. కెఫిన్ తలనొప్పి, అలసట, చికాకు, నిరాశకు కారణమవుతుంది. జీర్ణక్రియ సమస్యలున్న వారు కాఫీకి దూరంగా ఉంటే మంచిది. మరీ తప్పదనుకుంటే రోజుకు ఒక కప్పు మాత్రమే తీసుకోవాలి.

గర్భం ధరించిన మహిళలు... పాలిచ్చే తల్లులు కాఫీ తాగకపోవడమే మేలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ తాగాలనుకుంటే మాత్రం డాక్టర్ సలహాలు తీసుకోవాలంటున్నారు. ఎసిడిటీ సమస్యలు ఉన్నవారు కూడా కాఫీని దూరం పెట్టడం మేలు. ఒకవేళ కాఫీని కచ్చితంగా రుచి చూడాలనుకుంటే మాత్రం భోజనం చేసిన తర్వాత తాగడం మంచిది.

# పడుకున్న వెంటనే నిద్రపట్టాలంటే

కొందరికి పడుకోగానే నిద్రపడుతుంది. మరికొంతమందికి ఏం చేసినా నిద్రపట్టదు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. టెన్షన్స్, ఒత్తిడి, ఆలోచనలు, హెల్త్ ప్రాబ్లమ్స్ ఇలాంటి చాలా కారణాలే ఉన్నాయి. వీటన్నింటి దూరం చేసి హ్యాపీగా నిద్రపోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి కారణంగా చక్కగా నిద్రపోతారు. అవేంటో తెలుసుకోండి. యోగా చేయడం వల్ల కూడా శరీరం, మనస్సు రెండూ హెల్దీగా మారతాయి. యోగాసనాలు చేస్తే ఒత్తిడి దూరమై చక్కగా నిద్రపడుతుంది. ఈ ఆసనాలు వేస్తే మానసిక ప్రశాంతంత పెరిగి నిద్ర బాగా పడుతుంది. ఇందులో ఎక్కువగా శవాసన, సేతు బంధాసనాలు ఉన్నాయి. మనం పడుకునే గది కూడా ప్రశాంతంగా ఉండేలా చూసుకోండి. పడుకునే రూమ్ వెలుతురు తక్కువగా ఉండాలి. దిండ్లు, బెడ్‌షీట్స్ క్లీన్ అండ్ నీట్‌గా ఉంటే హ్యాపీగా నిద్రపోతారు.

చమోమిలే టీ.. రాత్రి పడుకునే ముందు ఓ హెర్బల్ టీ తాగితే చక్కగా నిద్రపడుతుంది. కానీ, కొన్ని హెర్బల్ టీలు తీసుకుంటే చక్కగా నిద్ర వస్తుంది. అందులో భాగంగా చమోమిలే టీ తాగితే నిద్ర సామర్థ్యం మెరుగుపడుతుంది. ఇది నిద్రలేమికి చెక్ పెడుతుంది. మంచి సంగీతతం కూడా నిద్రని మెరుగ్గా మారుస్తుందని మీకు తెలుసా.. మంచి మైల్డ్ మ్యూజిక్ వింటుంటే హ్యాపీగా నిద్రపోతారు. అయితే పడుకోవడానికి రెండు గంటల ముందు వింటే మనసు ప్రశాంతంగా మారుతుంది. స్లీప్ మాస్క్ కారణంగా కూడా చక్కగా నిద్రపోతారు. పడుకోవడానికి గంట ముందుగానే టీవీలు, ఫోన్స్ దూరం పెట్టి స్లీప్ మాస్క్ వేసుకోండి. దీని వల్ల మీ కళ్ళు ఆటోమేటిగ్గా నిద్రకి రెడీ అయిపోయినట్లుగా ఉంటాయి. కాబట్టి, హ్యాపీగా నిద్రపోతారు. ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అయిపోతే త్వరగా పడుకుంటారని మర్చిపోవద్దు.






# ఈ ఆయిల్ రాస్తే 40లోనూ అందంగా..








స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఏ వయసులో అయినా అందంగా కనిపించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో 40 ఏళ్ళొచ్చాక స్కిన్ మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

కొన్ని నేచురల్ ప్రోడక్ట్స్ మిమ్మల్ని యవ్వనంగా, కాంతివంతంగా చేస్తుంది. అలాంటి కొన్ని ప్రోడక్ట్స్ గురించి తెలుసుకుని వాటిని ఫాలో అయితే చర్మాన్ని మెరిపించుకోవచ్చు. అలాంటి కొన్నింటి గురించి తెలుసుకుందాం.

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

ఐక్రీమ్.. ఐ క్రీమ్ అప్లై చేయడం వల్ల మీ ముఖంలో అత్యంత సున్నితమైన చర్మం. కాబట్టి, వాటిని కూడా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దానికోసం ఐక్రీమ్ వాడడం చాలా మంచిది. దీని వల్ల కంటి చుట్టూ ఉన్న చర్మం ఈవెన్‌గా కనిపిస్తుంది.

నైట్ క్రీమ్.. ఇక నైట్ టైమ్ గ్రేప్ సీడ్ ఆయిల్ ఉన్న క్రీమ్స్, మాయిశ్చరైజర్స్ వాడడం మంచిది. దీని వల్ల స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అందంగా కనిపిస్తుంది. కాబట్టి కచ్చితంగా క్రీమ్ వాడేలా చూసుకోండి.

ఎక్స్‌ఫోలియేషన్.. గ్లైకోలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ సరిగ్గా పనిచేస్తుంది. ముడతలని తగ్గించి స్కిన్ మెరిసేలా చేస్తుంది. వారానికి 2 సార్ల కంటే ఎక్కువగా వాడొద్దు.


టోనింగ్.. సహజమైన రెటినోల్ ఉన్న టోనర్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, బిగుతుగా మారుతుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. ఇందులో నేచురల్‌గా ఉన్నవాటిని ఎంచుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయని గుర్తుపెట్టుకోండి.

మాయిశ్చరైజర్.. పగటిపూట ఎస్పీఎఫ్ ఉన్న మాయిశ్చరైజర్ రాయండి. యూవీఏ, యూవీబి ఉన్న మాయిశ్చరైజర్ చర్మాన్ని ఎండ నుంచి వచ్చే హానికరమైన ప్రభావాల నుండి కాపాడుతుంది.

క్లెన్సర్.. క్లెన్సర్‌లలో హైలురోనిక్ యాసిడ్ ఉన్న ప్రోడక్ట్ వాడొచ్చు. దీని వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. దీని వల్ల చర్మంపై గీతలు, ముడతలు తగ్గుతాయి. చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది.

విటమిన్ ఈ ఆయిల్.. విటమిన్ ఈ ఆయిల్ కూడా స్కిన్ టోన్‌కి మేలు చేస్తుంది. దీని వల్ల చర్మ క్యాన్సర్‌కి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, దీనిని కూడా రెగ్యులర్‌గా అప్లై చేయాలి.

# పెళ్ళి చేసుకోకపోవడమే మంచిది..





ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, రిలేషన్ షిప్ అనే ఫీలింగ్స్‌ని ఎంజాయ్ చేయాలనుకుంటారు. అయితే, కొంతమంది వీటిలోకి అడుగుపెట్టాలంటే భయపడుతుంటారు. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. వాటి నుంచి ఎలా బయటపడాలో తెలుసుకోండి.

ఎవరు ఎవరితోనైనా ప్రేమలో పడొచ్చు. వారితో లైఫ్ స్టార్ట్ చేయొచ్చు. అయితే, రిలేషన్‌షిప్ స్టార్ట్ చేసే ముందు మీరు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలి. అప్పుడే అది హ్యాపీగా ఉంటుంది. కానీ, కొంతమందికి కొన్ని భయాలుంటాయి. దీనికి చాలానే కారణాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏంటి. వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోండి.

ప్రశాంతంగా లేనప్పుడు.. ఏ పని చేసేప్పుడైనా మనం, మన మనస్సు ప్రశాంతంగా ఉండాలి. అప్పుడే ఆ రిలేషన్ బావుంటుంది. ఎంజాయ్ చేస్తారు. అలా లేనప్పుడు ఆ రిలేషన్ స్టార్ట్ చేసినా ఎంజాయ్ చేయలేరు. కాబట్టి, ఏ ఆలోచనలతోనో మీరు రిలేషన్‌షిప్ మొదలుపెట్టడానికి భయపడతారు. కాబట్టి, మీరు ఎప్పుడైతే మానసికంగా, శారీరకంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే రిలేషన్‌ని మొదలు పెట్టడం మంచిది.

కనెక్ట్.. ప్రేమైనా, పెళ్ళైనా సరే కాబోయే పార్టనర్‌తో కనెక్ట్ అయినప్పుడే సక్సెస్ అవుతుంది. కాబట్టి, మీకు ఇష్టం లేకపోయినా ఆ రిలేషన్‌లోకి వెళ్ళే బదులు సోలోగా ఉండడమే సో బెటర్ అనుకుంటారు. అలాంటప్పుడు, ముందుగా మాట్లాడండి. ఒకరికొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేసి తర్వాత రిలేషన్‌షిప్ మొదలుపెట్టండి.

అందరినీ చూసి..మన చుట్టూ ఉన్నవారు పెళ్ళి, ప్రేమలతో బిజీగా ఉన్నారు. మనం కూడా మనం కూడా మొదలెట్టాల్సిందేనని రిలేషన్ షిప్ స్టార్ట్ చేయొద్దు. ఇలాంటి కారణాలతో రిలేషన్ షిప్ స్టార్ట్ చేస్తే మీరు, మీతో పాటు మీ పార్టనర్ కూడా హ్యాపీగా ఉండలేరు. త్వరగానే బోర్‌గా ఫీల్ అయితే.. కొందరికీ ఏ పనులపైనా అయినా కూడా త్వరగా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. దీని వల్ల మీకు మీ రిలేషన్‌షిప్ కూడా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, అలా చేయకుండా కమిట్‌మెంట్‌గా ఉంటేనే ముందుకెళ్ళడం మంచిది.

స్వేచ్ఛగా ఉండాలనుకుంటే.. కొంతమందికి కమిటెడ్‌గా ఉండడం అస్సలు నచ్చదు. తమని వేరేవారు క్వశ్చన్ వేయకూడదు ఎలాంటి రిస్ట్రిక్షన్స్ ఉంచొద్దు. ఇలాంటప్పుడు మీరు అలాంటి రిలేషన్‌షిప్‌లోకి వెళ్ళకుండా ఉండడమే మంచిది. ఎందుకంటే సమస్యలు ఉంటాయి. కొన్ని బాధ్యతలు ఉంటాయి. వీటన్నింటిని మీరు హ్యాండిల్ చేయడం ఇబ్బందిగా ఫీల్ అవుతారు. కొంత మందికి ఎక్స్ తాలుకూ జ్ఞాపకాలు, ఆ ఆలోచ నలు ఉంటే అప్పుడే కొత్త బంధంలోకి వెళ్ళకపోవడం మంచిది. దీంతో మీరు మానసికంగా కనెక్ట్ కాలేకపోవచ్చు. కాబట్టి, వీటికి దూరంగా ఉండడం మంచిది.



# సుకన్య సమృద్ధి ఖాతా ఫ్రీజ్ అయిందా? ఇలా యాక్టివేట్ చేసుకోండి!

పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో ఇన్వెస్ట్ చేస్తూ మధ్యలో ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో విఫలమయ్యారా? మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఫ్రీజ్ అయిందా? అయితే జరిగేది ఇదే. మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలో తెలుసా? సింపుల్ ప్రాసెస్.. తెలుసుకోండి.

ఆడ పిల్లల భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది. 10 ఏళ్ల లోపు ఆడ పిల్లల పేరుపై పెట్టుబడి పెట్టవచ్చు. వారి ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులకు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే అవకాశం ఉంటుంది. నెల నెలా చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు 8 శాతం మేర అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ కన్నా ఇది ఎక్కువే. ప్రతి ఏటా కంపౌండింగ్ ప్రయోజనం ఇందులో ఉంటుంది. ఇందులో ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను రాయితీ సైతం పొందవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం సాధారణంగా ఇది 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ కలిగి ఉంటుంది. ఏడాది రూ.250 నుంచి రూ. 1.5 లక్షల వరకు ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. పోస్టాఫీసులు, బ్యాంకుల్లో ఈ ఖాతా తెరవచ్చు.

అయితే, చాలా మంది సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకుని కొన్ని నెలలు రెగ్యులర్‌గా పేమెంట్స్ చేసినా.. ఆ తర్వాత వివిధ కారణాలతో పేమెంట్స్ చేయడంలో విఫలమవుతున్నారు. ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్స్ చేయడంలో విఫలమైతే ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అంటే మీ ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఇలా అంకౌట్ ఫ్రీజ్ అయితే ఏం జరుగుతుంది? ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

యాక్టివేట్ చేసుకోండిలా.. మీ అకౌంట్ ఉన్న పోస్టాఫీసు లేదా బ్యాంక్ బ్రాంచుకు వెళ్లాలి. ఖాతాదారుల పేరు, అకౌంట్ నంబర్, ఎందుకు ఖాతా ఫ్రీజ్ అయ్యింది అనే కారణాలు తెలుపుతూ రాతపూర్వకంగా తమ ఖాతాను యాక్టివేట్ చేయాలంటూ వినతి పత్రం అందజేయాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించాలి. మీ ఖాతా ఎన్ని సంవత్సరాలు ఫ్రీజ్ అయితే అన్ని ఏళ్లకు రూ.50 చొప్పున పెనాల్టి చెల్లించాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించినట్లయితే అధికారులు వాటిని పరిశీలించి మీ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీరు మళ్లీ రెగ్యులర్‌గా డిపాజిట్ చేసుకుని బెనిఫిట్స్ పొందవచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ అనేది తిరిగి యాక్టివేట్ చేసుకోవాలంటే ఖాతా ఫ్రీజ్ అయ్యి మూడేళ్లలోపు ఉండాలి. మూడేళ్ల నిర్దేశిత పీరియడ్ దాటినట్లయితే రివైవల్ చేసే అర్హతను కోల్పోతారు. ఇన్‌యా క్టివ్‌గా మారిన ఆరు నెలల లోపు ఖాతాను పునరుద్ధరించడంలో విఫలమైతే, మిగిలిన బ్యాలె న్స్ ప్రభుత్వా నికి బదిలీ చేయబడుతుంది.



# విప్రో బాటలోనే మరో ఐటీ దిగ్గజం షాకింగ్ నిర్ణయం..

భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఇటీవలి కాలంలో షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో.. దీనిని తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొద్దిరోజుల కిందట భారత ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు అదే బాటలో పయనించింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.



ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందంటే? దేశంలోని మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కఠిన నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని తన కార్యాలయం ఆస్తుల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. అనవసర ఖర్చుల మదింపులో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాన్- కోర్ రియల్ ఎస్టేట్ ఎస్టేట్ అసెట్స్ మానిటైజే చేసేందుకు, కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. కొద్ది రోజుల కిందట దిగ్గజ ఐటీ సంస్థ విప్రో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్న సంగతి తెలిసిందే.

విప్రో.. హైదరాబాద్, బెంగళూరులోని తన రెండు ఆఫీసులకు చెందిన ఆస్తుల్ని విక్రయించాలని చూస్తోంది. ఈ ఆస్తుల విక్రయంతో వచ్చిన నగదును కార్యకలాపాల స్థిరీకరణ కోసం వినియోగించాలని భావిస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ వర్క్ మోడ్‌తో.. ఆఫీసుల అవసరం తగ్గినందునే.. వేర్వేరు నగరాల్లోని కార్యకలాపాల్ని స్థిరీకరించడం కోసం ఇలా చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని 14 ఎకరాల స్థలం, బెంగళూరులోని 25 ఎకరాల స్థలం విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ.. బెంగళూరు జిగానీ పారిశ్రామిక ప్రాంతంలో 27 ఎకరాల మేర విస్తరించి ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ క్యాంపస్ విక్రయించాలని చూస్తోంది. ఈ మొత్తం ప్రాంతం విస్తీర్ణం 1.6 మిలియన్ చదరపు అడుగులు. ఇక ఈ ప్రాపర్టీ విలువ రూ. 550 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. రోషిణీ నాడార్ నేతృత్వంలోని టెక్ వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా.. కొత్త రంగాల్లోకి కూడా ప్రవేశించాలని చూస్తోంది. కర్ణాటకలో సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం 400 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఇంకా గతేడాది హార్డ్‌వేర్ వ్యాపారం నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కిందటి ఏడాది చెన్నైలో 6.5 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసింది.

# భారీగా పెరిగిన ఇళ్ల ధరలు..

రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో హైదరాబాద్ మహానగరం దూసుకెళ్తోంది. దిగ్గజ మెట్రో నగరాలతో పోటీపడుతుండటమే కాదు.. వాటికి మించిన డిమాండ్ ఇక్కడ ఉండటం గమనార్హం. ఇక ఇళ్ల ధరల విషయానికి వస్తే లో హైదరాబాద్‌లోనే రేట్లు భారీగా పెరగడం విశేషం. ముంబై, బెంగళూరు వంటివి కూడా మన వెనుకే ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం ఇళ్లకు డిమాండ్ బలంగా కొనసాగుతోంది. ఇది ధరలకు మద్దతిస్తోంది. అంటే ఇళ్ల ధరలు పెరుగుకుంటూ పోతూనే ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే.. హైదరాబాద్ నగరంలోనే ఇతర సిటీలతో పోలిస్తే ధరలు ఎక్కువగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో



చూసుకుంటే గనుక దేశంలోని 8 ప్రధాన నగరాల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. ఇళ్ల ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు క్రెడాయ్, కొలియర్స్, లియాసెస్ ఫొరాస్ జాయింట్ రిపోర్ట్‌లో వెల్లడైంది. అయితే ఇతర ప్రధాన నగరాలతో చూస్తే భాగ్యనగరంలోనే రేట్లు ఎక్కువగా పెరగడం గమనార్హం. అన్నింట్లో చూసుకుంటే గనుక హైదరాబాద్ మార్కెట్లోనే కిందటేడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ధరలు పెరిగాయి. ఇక్కడ ఇప్పుడు చదరపు అడుగుకు రూ. 11,040 పలుకుతుండటం విశేషం. ఇదే బెంగళూరులో చూసుకుంటే 18 శాతం మేర పెరిగాయి. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర రూ. 9471గా ఉంది. పుణెలో జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో 12 శాతం పెరిగిన ఇళ్ల ధరలు.. చదరపు అడుగుకు రూ. 9014గా ఉంది. అహ్మదాబాద్‌లో 9 శాతం పెరిగింది. చదరపు అడుగు ధర రూ. 6613 కు చేరింది. ఇక చెన్నైలో 7 శాతం మేర ధరలు పెరిగి ప్రస్తుతం ఇక్కడ చదరపు అడుగు రేటు రూ. 7712 వద్ద ఉంది. దిల్లీ ప్రాంతంలో 12 శాతం ధరలు పెరగ్గా చదరపు అడుగుకు రూ. 8655 పలుకుతోంది. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 12 శాతం ఎగబాకి రూ. 7406 వద్ద కొనసాగుతోంది. ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్‌లో కేవలం ఒక శాతం మాత్రమే ఇళ్ల ధరలు పెరిగాయి. అయినప్పటికీ ఇక్కడ చదరపు అడుగు ధర ఏకంగా రూ. 19,585 వద్ద ఉండటం గమనార్హం. '2023లో ఇళ్ల కొనుగోలుదారుల్లో సానుకూల సెంటిమెంట్ ఉంది. దీంతో హౌసింగ్ రిజిస్ట్రేషన్లు పెరిగిన నేపథ్యంలో.. పరోక్షంగా ఇళ్ల ధరలు పెరిగేందుకు దారితీసింది.' అని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పుకొచ్చారు. భారత్‌లోని 8 ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు 10 శాతం పెరగడం.. పోటీతో కూడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను ప్రతిఫలిస్తోందని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ చెప్పారు.



# ఐసీఐసీఐ బ్యాంక్ కీలక ప్రకటన..

ప్రైవేట్ రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. రూపే క్రెడిట్ కార్డుల్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో డిజిటల్ పేమెంట్స్ ఎక్కువైన సంగతి తెలిసిందే. ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే గతంలో ఈ యూపీఐ యాప్స్‌కు బ్యాంక్ అకౌంట్లు మాత్రమే యాడ్ చేసుకునేందుకు వెసులుబాటు ఉండేది. ఇప్పుడు క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసుకునే ఆప్షన్ వచ్చింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు.. ఆయా అప్లికేషన్లకు తమ క్రెడిట్ కార్డుల్ని లింక్ చేసేందుకు అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు మరో దిగ్గజ బ్యాంక్ ఐసీఐసీఐ కూడా అదే బాటలో పయనించింది. తమ కస్టమర్లకు డిజిటల్ పేమెంట్స్‌ను మరింత చేరువ చేసే ఉద్దేశంతో.. తన రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నామని స్పష్టం చేసింది.

ఈ ఇంటిగ్రేషన్.. ఐసీఐసీఐ బ్యాంకు కస్టమర్లకు తమ రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు అనుసంధానం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇకపై కస్టమర్లు.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఆయా క్రెడిట్ కార్డులతో యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ రూపే కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు లింక్ చేయడం ద్వారా.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినా.. భోజనం చేసినా, వాహనాలకు ఇంధనం కొట్టించినా లేదా బిల్స్ చెల్లించినా.. ఐసీఐసీఐ బ్యాంక్ రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లు ఇప్పుడు యూపీఐ ట్రాన్సాక్షన్ల సౌలభ్యం, సెక్యూరిటీని ఆస్వాదించవచ్చు. దీనికి అదనంగా వినియోగదారులు.. ఆఫ్‌లైన్‌లో పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లలో కూడా సులభంగానే పేమెంట్స్ చేయొచ్చు. ఇకపై ఈ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారులు.. వారి ఖర్చులపై రివార్డు పాయింట్లను పొందొచ్చు. పలు ట్రాన్సాక్షన్లకు రూపే క్రెడిట్ కార్డుల్ని ఉపయోగించే కస్టమర్లకు ఇది అడిషనల్ బెనిఫిట్‌గా మారుతుంది. రివార్డ్ పాయింట్లను పలు ప్రయోజనాల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.

# భారత సంతతి రేడియో జాకీపై హత్యాయత్నం..



ముగ్గురు ఖలిస్థానీలను దోషులుగా తేల్చిన కోర్టు దాదాపు మూడేళ్ల కిందట న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో భారత సంతతికి చెందిన రేడియ జాకీపై ఖలీస్థానీ వేర్పాటువాదులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. తమ భావజాలాన్ని వ్యతిరేకిస్తున్నాడనే అక్కసుతో ఆయనను టార్గెట్ చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయన రెండు నెలల పాటు ఆస్పత్రులో చికిత్స అనంతరం కోలుకున్నారు. ఏకంగా 350 కుట్లు పడ్డాయంటే ఎంతలా ఒంటికి గాయాలయ్యాయో అర్థం చేసుకోవచ్చు. తాజాగా, ఈ కేసులో న్యూజిలాండ్ కోర్టు ముగ్గుర్ని దోషులుగా నిర్ధారించింది.

భారత సంతతికి చెందిన రేడియో జాకీపై హత్యాయత్నం కేసులో ముగ్గురు ఖలిస్థానీ తీవ్రవాదులను న్యూజిలాండ్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఖలిస్థానీ భావజాలానికి వ్యతిరేకంగా గళం విప్పిన ఆక్లాండ్ రేడియో హోస్ట్ హర్నేక్ సింగ్‌పై హత్యకు ఈ ముగ్గురూ కుట్రలు చేసినట్టు పేర్కొంది. 27 ఏళ్ల సర్వజీత్ సిద్దూ, 44 ఏళ్ల సుఖ్‌ప్రీత్ సింగ్, అక్లాండ్‌కు మరో వ్యక్తి.. హర్నేక్‌పై దాడికి పాల్పడ్డారు. వేర్పాటువాద ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడటాన్ని తట్టుకోలేకపోయిన ఖలీస్థానీలు.. అతడ్ని హత్య చేయడానికి పూనుకున్నారు. దీంతో 2020 డిసెంబరు 23న ఇంటి వద్దే అతడిపై కత్తులతో దాడిచేశారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి మార్క్ వూల్‌ఫోర్డ్.. సమాజ రక్షణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా బలమైన నిరోధం అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇంటి బయటే హర్నెక్ సింగ్‌పై మెరుపుదాడి చేసిన తీవ్రవాదుల బృందం.. 40 కంటే ఎక్కువ కత్తిపోట్లు పొడించింది. దాదాపు మృత్యు ముఖంలోకి వెళ్లిన అతడు కోలుకోవడానికి 350 కంటే ఎక్కువ కుట్లు, అనేక శస్త్రచికిత్సలు చేశారు.

'ఈ దాడి వెనుక మతోన్మాదం ఉంది. … ఈ సందర్భంలో శిక్షకు భిన్నమైన విధానం అవసరం. మరింత హింస నుంచి సమాజాన్ని రక్షించడంపై దృష్టి పెట్టాలి ఇతరులను నిరోధించే బలమైన సందేశాన్ని పంపడం చాలా అవసరం' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మూడు కార్లతో వెంబడించిన దుండగులు.. ఇంటి దగ్గర కారు దిగుతుండగా ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తీవ్ర గాయాలైన అతడు వారి నుంచి తప్పించుకుని కారులోకి వెళ్లి లాక్ చేసి, హారన్ మోగించాడు. ఆ శబ్దానికి ఇరుగుపొరుగు వారు బయటకు రావడంతో నిందితులు అక్కడ నుంచి పరారయ్యారు.

అంతకు ముందు అవతార్ సింగ్ అనే మాజీ బాడీ బిల్డర్ కోర్టులో మాట్లాడుతూ.. అక్లాండ్‌కు చెందిన నిందితుడితో తనకు స్నేహం ఏర్పడిందని, అయితే, అతడికి మాఫియాతో సంబంధాలున్నట్టు తెలిసి 2018 నుంచి దూరం పెట్టినట్టు తెలిపాడు. హర్నెక్‌ను చంపాలని తనను అడిగితే తిరస్కరించానని అవతార్ ఫ్రెండ్ బల్జిందర్ కూడా కోర్టులో వెల్లడించాడు. డిసెంబరు 23న జస్పాల్ సింగ్ తనకు ఫోన్ చేసి.. పని పూర్తయిందని, ఇకపై రేడియోలో అతడి గొంతు వినబడదని చెప్పాడని వివరించాడు.

సిక్కు మతానికి సంబంధించిన తన అభిప్రాయాలు ఉదారవాదంతో కూడుకుని ఉంటాయని, అయితే తనపై హత్యాయత్నం చేసివారు సంప్రదాయవాద వైపు ఉన్నారని హర్నేక్ పేర్కొన్నారు. హత్యాయత్నం నేరానికి సంబంధించి సాక్ష్యాలు, ఆధారాలు బలంగా ఉండటంతో ముగ్గుర్నీ న్యాయమూర్తి దోషులుగా నిర్ధారించారు. వీరికి వచ్చే ఏడాది శిక్షలను ఖరారుచేయనున్నారు.

# తుపాకీ గురిపెట్టి తాళి కట్టించారు!

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడు.. టీచర్ కొలువులో చేరాడు. దీంతో అతడ్ని తన అల్లుడిగా చేసుకోవాలని భావించిన ఓ వ్యక్తి.. తన కుమార్తెను పెళ్లి చేసుకోవాలని కోరాడు. కానీ, అందుకు ఆ యువకుడు నిరాకరించాడు. దీంతో ఎలాగైనా తన కూతుర్నే అతడు పెళ్లి చేసుకోవాలని, మరొకరితో అతడికి పెళ్లి జరగకూడదని భావించాడు. కొందర్ని అతడు విధులు నిర్వహిస్తోన్న స్కూల్‌కు పంపి.. ఎత్తుకొచ్చి బలవంతంగా పెళ్లి చేయించిన ఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడ్ని కిడ్నాప్ చేసి.. అతడికి తుపాకి గురిపెట్టి ఓ యువతి మెడలో బలవంతంగా తాళి కట్టించారు. విస్తుగొలిపే ఈ ఘటన బిహార్‌లోని వైశాలి జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వైశాలి జిల్లా మహేయ మల్పూర్ గ్రామానికి చెందిన యువకుడు గౌతమ్ కుమార్.. ఇటీవలే బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో అర్హత సాధించాడు. అతడికి రేపురాలోని ఉత్క్రామిత్ మధ్య విద్యాలయ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం లభించింది. ఇటీవలే అతడు విధుల్లో చేరాడు. అయితే, బుధవారం మధ్యాహ్నం కారులో వచ్చిన కొందరు వ్యక్తులు.. స్కూల్ నుంచి గౌతమ్‌ను బలవంతంగా తీసుకెళ్లిపోయారు. ఈ విషయం గౌతమ్ కుటుంబసభ్యులకు తెలియడంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు తొలుత పట్టించుకోకపోవడంతో అతడి కుటుంబసభ్యులు అదే రోజు రాత్రి రోడ్డుపై నిరసనకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై.. గౌతమ్ ఆచూకీ కోసం గాలించారు. గురువారం ఉదయం అతడు ఎక్కడున్నదీ గుర్తించారు. గౌతమ్‌ను రాజేశ్ రాయ్ అనే వ్యక్తి అపహరించి.. తన కుమార్తెతో బలవంతంగా పెళ్లిచేసినట్టు తేలింది. గతంలో తన కుమార్తె చాందినీని పెళ్లి చేసుకోవాల్సిందిగా తన కుమారుడ్ని కోరాడని, అందుకు తిరస్కరించడంతో భౌతికదాడికి కూడా పాల్పడినట్టు బాధిత కుటుంబం ఆరోపించింది. తుపాకీ ఎక్కుపెట్టి తనతో బలవంగా తాళి కట్టించారని గౌతమ్ వాపోయాడు. నిందితులపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తనకు ఈ పెళ్లి అసలు ఇష్టం లేదని చెప్పాడు. ఇటీవల పట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. ఆర్మీ ఉద్యోగికి లఖీసరాయ్ అమ్మాయితో చేసిన 'బలవంతపు పెళ్లి'ని రద్దుచేసిన విషయాన్ని గుర్తుచేశాడు. 'న్యాయమూర్తి ఎదుట ఉపాధ్యాయుడు వాంగ్మూలాన్ని రికార్డ్ చేస్తాం.. మేము అమ్మాయి బంధువులతో కూడా మాట్లాడుతున్నాం' అని పటేపూర్ పోలీస్ స్టేషన్ అదనపు ఇంఛార్జ్ హసన్ చెప్పారు.

# హెచ్ఐసీసీ ప్రారంభం

ప్రతిష్ఠాత్మక నాప్ కాన్- 2023 25వ జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్ హోటల్‌లో నవంబరు 30 ప్రారంభమైంది. ఇండియన్ ఛెస్ట్ సొసైటీ, నేషనల్ కాలేజీ ఆఫ్ ఛెస్ట్ ఫిజీషియన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల సదస్సును ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, శ్వాసకు, ఆరోగ్యానికి సంబంధించిన సుదర్శన క్రియా యోగాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ప్రారంభించారు. 'ఊపిరితిత్తుల పునరుజ్జీవం ద్వారా కొత్త జీవితం' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో సదస్సు కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ఆర్. విజయకుమార్, పద్మశ్రీ డాక్టర్ ఫారుఖీ, పద్మశ్రీ డాక్టర్ కిషన్, ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ రణ్ దీప్ గులేరియా, డాక్టర్ దీపక్ తల్వారా, డాక్టర్ గౌతమ్ భగత్, డాక్టర్ ఎస్. ఎన్ రావు మొదలైన ప్రముఖ జాతీయ శ్వాసకోశ వైద్య నిపుణులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్యులు మానవాళికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. సాధారణంగా మనం అంతగా పట్టించుకోని శ్వాస, అనేక లయలలో మన భావావేశాలతో సంబంధం కలిగి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శ్వాసకు గల ప్రాధాన్యత శ్వాసకోశ వైద్యులకు తెలుసని, కేవలం వ్యాధులను నయం చేయడం మాత్రమే కాకుండా, వ్యాధులు రాకుండా నివారించే విషయంలో వారు కీలకపాత్ర పోషించాల్సి ఉందని గురుదేవ్ అభిప్రాయపడ్డారు. మన ఆలోచనలు, భావాలను మనం శ్వాసించే విధానం ఎలా ప్రభావితం చేయగలదో వివరిస్తూ... భారతీయ యోగ సాధకులు పాటించి, వివరించిన శ్వాస




ప్రక్రియలపై అధ్యయనాలు చేయాలని, సామాన్య ప్రజలు మరింత బాగా శ్వాస తీసుకునేందుకు సహాయపడాలని కోరారు. ఈ సందర్భంగా నిపుణులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.. మనం ధ్యానం చేసేటప్పుడు మన శ్వాస ఏవిధంగా మెత్తనై, దీర్ఘంగా మారుతుందో వివరించారు. 'మన రెండు నాసికా రంధ్రాల ద్వారా పీల్చుకునే గాలి ఒకే విధంగా ఉండదు' అని సూచిస్తూ ఆయన, కుడి నాసిక మన జీవక్రియకు, ఎడమ నాసిక ధ్యానానికి సంబంధించి ఉంటుందని అన్నారు. శరీరంలోని వివిధ భాగాలలో వివిధ అనుభూతులు స్థిరపడతాయని, వాటిని నియంత్రించి, చెడు భావావేశాలను తొలగించి, మంచి అనుభూతులను పెంపొందించేందుకు శ్వాస మనకు సహాయపడుతుందని శ్రీశ్రీ రవిశంకర్ వివరించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తెలంగాణ నృత్యరూపకం పేరిణి నాట్యం, పేరిణి లాస్యం ఆహూతులను అలరించాయి. కార్యక్రమానికి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కామినేని ఆసుపత్రి శ్వాసకోశ విభాగాధిపతి డాక్టర్ శుభకర్ కంది మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్య నిపుణులను, అధ్యయన కర్తలను ఒకదగ్గరకు చేర్చేందుకు ఈ నాప్ కాన్ 2023 వేదిక ఉపయోగపడిందని తెలిపారు. 'శ్వాసకోశ విజ్ఞానంలోని సరికొత్త విషయాలను పంచుకుని, సమన్వయం ద్వారా ప్రగతి సాధించేందుకు ఉద్దేశించిన ఈ సదస్సుకు 65 దేశాల నుంచి 3000కుపైగా వైద్యులు, పరిశోధకులు హాజరయ్యారు. 108 శాస్త్ర విజ్ఞాన చర్చలు ఇక్కడ జరగనున్నాయి' అని ఆయన తెలిపారు.

# యూకేలో అదృశ్యమైన భారత విద్యార్థి కథ విషాదాంతం




విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి.. మంచి ఉద్యోగం సాధించాలని కలలుగన్న ఓ రైతు కుటుంబానికి చెందిన యువకుడు తన కల నెరవేరకుండానే ఈ లోకాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయాడు. గత నెల యూకేలో మిస్సైన భారత యువకుడు.. లండన్‌లోని థేమ్స్ నదిలో శవంగా కనిపించాడు. దీంతో తమ కుమారుడు ప్రయోజకుడైతే చూసి సంతోషపడాల్సిన తల్లిదండ్రులు తీవ్ర శోకంలో మునిగిపోయాయి. దేశం కాని దేశంలో అతడు చనిపోవడం వారికి గుండెకోత మిగిల్చింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్యకు వెళ్లి.. గత నెలలో అదృశ్యమైన భారతీయ విద్యార్థి కథ విషాదాంతమైంది. 23 ఏళ్ల మిత్ కుమార్ పటేల్ లండన్‌లోని థేమ్స్ నదిలో శవమై తేలాడు. మిత్ మృతదేహాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్‌కు చెందిన మిత్ కుమార్ పటేల్ ఉన్నత చదువుల కోసం సెప్టెంబరులో బ్రిటన్‌కు వెళ్లాడు. నవంబర్ 20 నుంచి షెఫీల్డ్ హాలమ్ యూనివర్సిటీలో చేరాల్సి ఉండగా.. అమెజాన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం కూడా సంపాదించాడు. ఈ క్రమంలో నవంబరు 17న వాకింగ్ కోసం వెళ్లిన మిత్.. ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అతడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 21న తూర్పు లండన్ కానరీ వార్ఫ్ ప్రాంతానికి సమీపంలోని థేమ్స్ నదిలో అతడి మృతదేహాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నారు. కానీ, ఈ మృతి అనుమానా స్పదంగా లేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో మిత్‌కుమార్ బంధువులు ఆన్‌లైన్‌లో విరాళాల సేకరణ ప్రారంభించారు. మిత్ బంధువు పార్థ్ పటేల్ గతవారం గో ఫండ్‌లో విరాళాల సేకరణ ప్రారంభించగా.. ఇప్పటి వరకూ 4,500 పౌండ్లకుపైగా సమకూరాయి. గ్రామీణ ప్రాంతంలో నివసించే ఓ రైతు కుటుంబానికి చెందిన మిత్ ఉన్నత చదువుల కోసం యూకే వచ్చి నవంబరు 17న అదృశ్యమయ్యాడు.. నవంబరు 21 అతడు లండన్ కానరీ సమీపంలో శవమై కనిపించా డు.. ఇది మాకు చాలా బాధాకరం.. కాబట్టి, మేము ఆ కుటుంబానికి సహాయం చేయడానికి నిధుల సేకరణ చేయాలని నిర్ణయించుకున్నాం.. అతడి మృతదేహాన్ని కూడా భారతదేశానికి పంపాం' అని పార్థ్ అన్నారు. సేకరించిన నిధులను భారతదేశంలోని విద్యార్థి కుటుంబానికి సురక్షితంగా బదిలీ చేస్తామని చెప్పారు.

# క్రేజీ వార్త





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ షూటింగ్ ప్రస్తుతం ముంబైలో శరవేగంగా జరుగుతోంది. ఇందులో నటించే హీరోయిన్ల గురించి అనేక వార్తలు ప్రచారంలో ఉన్నాయి. దీపికా పదుకునేతో పాటుగా మరో ముగ్గురు నలుగురు కథా నాయికలు కనిపించనున్నారని వార్తలు వస్తు న్నాయి. ఈ నేపథ్యంలో రష్మిక మందన పేరు తెర మీదకు వచ్చింది. తాజాగా ఆమె సెట్స్‌లో అడుగు పెట్టినట్లు తెలుస్తోంది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచరస్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి.

అందుకే ఏ చిన్న న్యూస్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాలో నటించే హీరోయిన్ల గురించి ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొనే హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటుగా మరో ముగ్గురు కథానాయికలు ఈ చిత్రంలో నటించనున్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే తాజాగా రష్మిక ఈ మూవీ షూటింగ్ లో జాయిన్ అయినట్లు వార్తలు వస్తున్నాయి.

రష్మిక మందన మంగళవారం బన్నీ-అట్లీ సినిమా సెట్స్‌లో చేరిందని, ముంబైలో షూటింగ్ జరుగుతోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భలతో కలిసి రష్మిక చిత్రీకరణలో పాల్గొంటోందని పేర్కొంది. నెల రోజుల పాటు ప్లాన్ చేసిన ఈ షెడ్యూల్‌లో కొన్ని కీలకమైన యాక్షన్ సీన్స్, ఎమోషనల్ సన్నివేశాలను షూట్ చేయనున్నారని తెలిపింది. రమ్య కృష్ణ, యోగి బాబు వంటి మరికొందరు నటీనటులు ఈ ప్రాజెక్ట్ లో భాగం అవుతున్నారని నివేదించింది.

విజయ్ దేవరకొండ, రష్మిక మందన ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లో పెళ్లి చేసుకుందని జోరుగా ప్రచారం సాగుతోంది. వివాహ వేడుక కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు కొన్ని వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి రెండో వారం వరకూ అల్లు అర్జున్ మూవీ షూటింగ్ కోసం రష్మిక డేట్స్ ఇచ్చిందని, ఆ తర్వాత వెడ్డింగ్ కోసం బ్రేక్ తీసుకుంటుందని ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. బన్నీ - రష్మిక కలిసి నటించిన 'పుష్ప: ది రైజ్', 'పుష్ప 2: ది రూల్' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి.

# చిరంజీవి కూతురిగా





మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి పండక్కి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన చిరు.. అదే జోష్‌తో తన తదుపరి చిత్రాన్ని సెట్స్ మీదకి తీసుకెళ్లడానికి రెడీ అవుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కాస్టింగ్ గురించి ఓ ఆసక్తికరమైన న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

చిరంజీవి 158వ సినిమా కోసం ప్రధాన నటీనటుల ఎంపిక పూర్తి చేస్తున్నారు దర్శకుడు బాబీ. నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిప్రియమణిని కథానాయికగా ఫైనలైజ్ చేసినట్లు సమాచారం. ఇందులో ఆమె చిరంజీవి భార్య పాత్రలో కనిపించనున్నారు. అలానే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కూడా ఈ ప్రాజెక్ట్ లో భాగం అవుతున్నారని తెలుస్తోంది. ఆయన ఒక పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించనున్నారని టాక్. మరోవైపు బాలీవుడ్ ఫిలిం మేకర్ కమ్ యాక్టర్ అనురాగ్ కశ్యప్ ను విలన్ రోల్ కోసం తీసుకున్నట్లు చెప్పుకుంటున్నారు. చిరు-బాబీ సినిమా తండ్రీ కూతుళ్ల మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్ చుట్టూ తిరిగే కథ అని గత కొన్ని రోజులుగా వార్తలు ప్రచారంలో ఉన్నాయి. అయితే కీలకమైన కూతురు పాత్రలో ఎవరు నటిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో అనస్వర రాజన్, కృతి శెట్టితో సహా పలువురు యంగ్ హీరోయిన్ల పేర్లు తెర మీదకు వచ్చాయి. ఇప్పుడు కొత్తగా సారా అర్జున్ పేరు వినిపిస్తోంది. చిరంజీవి కుమార్తెగా సారా కనిపించనుందని అంటున్నారు.'నాన్న' సినిమాలో బాలనటిగా అలరించిన సారా అర్జున్.. చాలా ఏళ్ల తర్వాత 'పొన్నియన్ సెల్వన్' మూవీలో కనిపించి అందరినీ ఆకర్షించింది. ఇటీవల 'ధురంధర్' చిత్రంలో హీరోయిన్‌గా నటించి బ్లాక్ బస్టర్ సొంతం చేసుకుంది. దీంతో ఒక్కసారిగా క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ఇప్పుడు ఆమెకు వరుస అవకాశాలు వస్తున్నాయి. సారా లీడ్ రోల్ లో నటించిన 'యుఫోరియా' చిత్రం ఫిబ్రవరి 6న రిలీజ్ కానుంది. 'ధురంధర్ 2' సినిమా మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పెద్దమ్మ గుడిలో



టాలీవుడ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, హీరోయిన్ ఛార్మి కౌర్ జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. హైదరాబాద్ లోని పెద్దమ్మ ఆలయంలో వీరిద్దరూ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ దర్శనం అనంతరం ఆలయం నుంచి బయటకు వస్తున్న వీరిద్దరి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇదిలా ఉండగా.. టాలీవుడ్ డేరింగ్ డైరెక్టర్‌గా పేరున్న పూరి జగన్నాథ్, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ భారీ పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా జనవరి 16న ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ మూవీకి స్లమ్ డాగ్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 33 టెంపుల్ రోడ్ అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి చిరిగిన దుస్తుల్లో బిచ్చగాడిలా కనిపిస్తూ.. చేతిలో కత్తి పట్టుకుని కళ్లజోడుతో పవర్‌ఫుల్‌గా దర్శనమిచ్చాడు. ఈ పాన్ ఇండియా మూవీలో హీరోయిన్‌గా సంయుక్త నటిస్తోంది. అలాగే టబు, విజయ్ కుమార్, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. పూరి కనెక్ట్స్, జేబీ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, జేబీ నారాయణరావు కొండ్రోల్లా ఈ మూవీని నిర్మిస్తున్నారు.

# ఎమోషనల్ పోస్ట్

తెలుగు సినిమా రంగంలో మరో విషాదం చోటు చేసుకుంది. గత కొంతకాలంగా రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న నటి వాహిని తుది శ్వాస విడిచారు. 1978లో జన్మించిన వాహిని, పలు తెలుగు, తమిళ చిత్రాలలో నటించారు. అలానే టీవీ సీరియల్స్ లోనూ కీలక పాత్రలు పోషించారు. బుల్లితెర వీక్షకులకు ఆమె జయ వాహిని పేరుతో పరిచయం. ఇటీవల విడుదలైన 'బహుర్భూమి' సినిమాలోనూ ఆమె నటించారు.

నరేశ్ విజయకృష్ణ టైటిల్ పాత్ర పోషించిన 'రఘుపతి వెంకయ్య నాయుడు' చిత్రంలో ఆమె కథానాయికగా చేశారు. కొంతకాలంగా ఆమె క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఆర్థిక పరిస్థితి బాగోకపోవడంతో ఆమెకు ఆర్థిక సాయం చేయాల్సిందిగా నటి కరాటే కళ్యాణి తోటి కళాకారులను, నటీనటులను కోరారు. ఆమె అభ్యర్థనకు స్పందించిన కొందరు సాయం చేశారు. అయినా వాహిని ఆరోగ్యం కుదుటపడకపోగా మరింత విషమించడంతో వైద్యులు ఇంటికి తీసుకెళ్ళమన్నారని, అలా స్వస్థలం విజయనగరం వెళ్ళిన ఆమె బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారని కరాటే కళ్యాణి తెలిపారు.



# బావ అంటే



డిస్కో శాంతికి సుచిత్ర అనే ఒక చెల్లెలు ఉందనే విషయం చాలా మందికి తెలియదు. అందుకు కారణం ఆమె నటనకి దూరంగా ఉంటూ రావడమే. అలాంటి ఆమె మోడలింగ్ వైపు నుంచి నిదానంగా సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. నెగెటివ్ షేడ్స్ తో కూడిన ఒక పాత్ర ద్వారా ఆమె ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ నేపథ్యంలో 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకి సంబంధించిన అనేక విషయాలను గురించి ఆమె ప్రస్తావించారు. "మా నాన్న ఆనందన్ గారు తమిళ .. మలయాళ .. కన్నడ సినిమాలు చేశారు. మేము మొత్తం 7 మంది సంతానం. బంగళాలు .. కార్లు .. విలాసవంతమైన జీవితాన్ని అనుభవించాము. ఫాదర్ చనిపోయిన తరువాత కుటుంబ బాధ్యతలను శాంతి అక్కయ్యనే ఎక్కువగా మోస్తూ వచ్చింది. వివాహమైన తరువాత కూడా ఆమె మమ్మల్ని చూసుకుంది. అందుకు శ్రీహరి బావ కూడా ఎప్పుడూ అడ్డుచెప్పలేదు. నిజంగా అది చాలా గొప్ప విషయం" అని అన్నారు. "శ్రీహరి బావ చనిపోయిన తరువాత కూడా, మా కుటుంబంలో ఎవరికీ ఎలాంటి అవసరం వచ్చినా శాంతి అక్క ఆదుకుంటూనే వచ్చింది. నా పెళ్లి చేసింది కూడా తనే. శ్రీహరి బావ చాలా మంచివారే. అయితే నేను .. మా అమ్మ ఎక్కువగా ఉన్నది లతక్క .. ప్రకాశ్ రాజ్ బావ దగ్గరే. అందువలన నాకు ప్రకాశ్ రాజ్ బావ అంటే ఇష్టం. ఇక శ్రీహరి బావ చనిపోవడం, లతక్క నుంచి ప్రకాశ్ రాజ్ బావ విడాకులు తీసుకుని వెళ్లిపోవడంతో మా ఫ్యామిలీ మళ్లీ కోలుకోని దెబ్బతిన్నట్టుగా అనిపించింది"

# యాంగ్రీ మ్యాన్

శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'బైకర్'. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తోంది. సీనియర్ నటుడు డా. రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. చాలా రోజులుగా నిర్మాణం జరుపుకున్న ఈ చిత్రాన్ని సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ రెడీ అయ్యారు. ఇటీవలే రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. ఈ క్రమంలో రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన పాత్రకు సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ చేశారు.

'బైకర్' సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన ప్రమోషల్ కంటెంట్ జనాల్లో ఆసక్తి కలిగించింది. టైటిల్‌కి తగ్గట్టుగానే శర్వానంద్ బైక్ రైడర్‌గా కనిపించనున్నారు. ఇందులో బుల్లెట్ సునీల్ అనే పాత్రను రాజశేఖర్ పోషించారు. తాజాగా విడుదలైన రీస్టార్ట్ గ్లింప్స్ లో ఫార్మర్ రేసర్‌గా ఆయన్ను పరిచయం చేశారు. "18 ఇండియన్ ఛాంపియన్ షిప్స్, 57 సౌత్ జోన్ టైటిల్స్, 100కి పైగా రేసులు" అంటూ నటుడు శశాంక్ రాజశేఖర్ పాత్రని ఎలివేట్ చేశారు.ఇండియన్ రేసర్లు లూజర్స్ అనే ఒపీనియన్ ఉంది అని శశాంక్ అంటే.. ఆ ఒపీనియన్ ని మారుద్దామని రాజశేఖర్ అంటున్నారు. చివర్లో శర్వానంద్ ఎంట్రీ ఇచ్చేలా కట్ చేసిన ఈ వీడియో ఆకట్టుకుంటోంది. ఇందులో రాజశేఖర్ స్టైలిష్ గా కనిపించారు. 'బైకర్' కథలో ఆయన చాలా ఇంపార్టెంట్ రోల్ పోషించినట్లు ఈ వీడియోని బట్టి తెలుస్తోంది. హీరో మంచి రేసర్ గా మారడంలో బుల్లెట్ సునీల్ పాత్ర కీలకమని అర్థమవుతోంది.

గతంలో యాంగ్రీ మ్యాన్ గా సినీ ప్రియులను అలరించిన రాజశేఖర్.. 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్టుగా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఇప్పుడు 'బైకర్' మూవీతో అలరించడానికి వస్తున్నారు. వర్క్ లేకుండా ఇంట్లో ఉంటే జైల్లో ఉన్నట్టే ఉంటుందని, దాదాపు 100 సినిమాలు చేసిన తర్వాత తాను అలసిపోయానని, ఇకపై హీరోగానే కాకుండా మంచి క్యారెక్టర్లు వస్తే చేయాలని కోవిడ్ పాండమిక్ తర్వాత ఫిక్స్ అయ్యానని రాజశేఖర్ ఆ మధ్య ఓ ఈవెంట్ లో చెప్పారు. ' బైకర్ ' స్టోరీ నచ్చడంతో ఈ సినిమాలో నటించడానికి ఒప్పుకున్నానని అన్నారు. మరి బుల్లెట్ సునీల్ పాత్ర రాజశేఖర్ కెరీర్ కు ఎలా హెల్ప్ అవుతుందో చూడాలి.



# డూప్ లేకుండా



ప్రముఖ కథానాయిక సంయుక్త కొత్త సంవత్సరంలో చక్కని విజయాన్ని 'నారీ నారీ నడుమ మురారి'తో అందుకుంది. దాంతో ఆమెలో సరికొత్త జోష్ నెలకొంది. అంతేకాకుండా ఈ యేడాది సంయుక్త నటించిన పలు క్రేజీ ప్రాజెక్ట్స్ విడుదల కాబోతున్నాయి. నిఖిల్ సరసన సంయుక్త నటించిన నాయికగా నటించిన పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ' ఏప్రిల్ 10న విడుదల కాబోతోంది. అలానే పూరి జగన్నాథ్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ స్ట్రీట్' కూడా వేసవి కానుకగా విడుదల కాబోతోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్నారు.

ఇదిలా ఉంటే సంయుక్త తొలిసారి హీరోయిన్ సెంట్రిక్ మూవీ 'ది బ్లాక్ గోల్డ్' లో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఈ మూవీలోని భారీ యాక్షన్ సీక్వెన్స్ లో సంయుక్త డూప్ సాయం లేకుండా నటిస్తోంది. ఈ స్టంట్స్ షూటింగ్ లో అవుతున్న గాయాలను సైతం ఆమె పట్టించుకోవడం లేదట.

సంయుక్త కెరీర్ లో 'ది బ్లాక్ గోల్డ్' ఒక స్పెషల్ మూవీగా నిలవనుందని దర్శకుడు యోగేష్ కె.ఎం.సి. చెబుతున్నారు. ఇది కూడా పాన్ ఇండియా యాక్షన్ డ్రామానే రూపుదిద్దుకుంటోంది. మాగంటి పిక్చర్స్ భాగస్వామ్యంతో హాస్య మూవీస్ బ్యానర్‌పై రజేష్ దండా దీనిని నిర్మిస్తున్నారు. ఈ సమ్మర్‌లోనే ఈ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో మురళీ శర్మ, రావు రమేష్, నాజర్, మనీష్ వాధ్వా ఇతర కీలకపాత్రలు చేస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో 'ది బ్లాక్ గోల్డ్' సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.